functions అన్నీ చేయడంకోసం officers కు ఎందుకు యివ్వాలి? ఫలానా వాళ్ళు members గా ఉండడానికి qualification ఉన్న వాడు అని మనం Law pass చేశాము. ఏ సంఘంలోనైనా ఎవరైనా lawకి వ్యతిరేకంగా వ్యవహరించినట్లయితే Tribunal ఎలాగూ వేస్తూనే ఉన్నారు. కావలసియుంటే tribunals హెచ్చు చేయవచ్చు. అంతకన్న వాటిమీద Superior Tribunal కూడ వేయవచ్చు. Quasi-judiciary functions ఉన్నచోట, judiciary functions ఉన్నచోట Government officers కు హక్కులు యివ్వడం అనేది నాయొక్క మన తత్వానికి విరుద్ధం, మన Constitution లో వ్రాసుకున్న directive principlesకు వ్యతిరేకం. Judiciary functions separate చేస్తున్నాము అని చెప్పాము. ఒకప్పుడు చెన్నపట్టణం province, ఆంధ్రరాష్ట్రం దేశమంతటికి ముందడుగు వేశారు. ఈ వ్యవహారంలో అవి చెప్పించుకున్నాము. Quasi judiciary functions, judiciary functions అంతే, Quasi judiciary గానే ఉంటాయి. ఇవన్నీ Registrar కు వాళ్ళకు అప్పజెప్పడం న్యాయంకాదు. అంతే కాదు. Rule making powers లో legislative functionను కూడ వాళ్ళకు అనేకమైనవి. శాసనాలలో యిస్తున్నాము. Outer limit ఏమీ చెప్పకుండా qualifying phrases లేకుండా wide గా ఈ powers అన్నీ ఆఫీసర్ళకు, executiveగా యిచ్చాము అని ఎప్పుడు చెప్పామో అప్పుడే executive కు legislature కు ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలను కొంతవరకు కలిపివేస్తున్నాము. వేరువేరుగా ఉండాలనే సరిహద్దులన్నిటిని కలిసివేస్తున్నాము అని మనవి చేస్తున్నాను. మనం Legislature లో కూర్చున్నప్పుడు మనం యివన్నీ సావకాశంగా ఆలోచించుకోవచ్చు. Executive లో కూర్చున్నప్పుడు పని pressure మీద వారు చెప్పేమాటలు వారు చెప్తారు, ఈ power మా చేతిలో లేకపోయినట్లయితే control చేయలేము. అని_మామూలుగా ప్రతి ఆఫీసరు చెప్పేటటువంటిదే, ఆ రోజులలో sales tax విషయంలోకూడ చూశాము. ఈ authority మాకు యివ్వకపోయినట్లయితే డబ్బు వసూలు కాదండి అనేవారు. ఈ powers మా చేతిలోఉంచుకోకపోయినట్లయితే మేము ఎవరినీ control చేయలేము అని యిక్కడ అంటారు. ఎవరిని ఎవరు control చేయాలని అడుగుతున్నాను. సహకార సంఘాలలో చేరినవారంతా ఇంతో అంతో చదువుకొన్నవారే. వారు నేర్చుకోవలసిన వ్యవహారాలంతా వారిమీద అట్టిపెట్టినట్లయితే వారు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. గాని పైనుంచి control చేయడం రద్దు చేయడం మొదలుగాగల అధికారాలతో Cooperative వారు వేసుకొనేటటువంటి officersకాదు gui-

న్నాను. 32 ఏండ్ల క్రింద ఉన్నటువంటి Legislative Proceedings చూసినా, ఈ రోజున మంత్రిగారు చెప్తున్న వాక్యాలు చూసినా అవి యివి ఒకటే. సంవత్సరములకు పేరుకు difference ఉంటుంది. గాని, భావాలు అవే. అప్పటికి యిప్పటికి ఒకలాగే ఉన్నట్లయితే మనం ముందుకు వెళ్ళలేము అని మనవి చేస్తున్నాను, చిల్లర వ్యవహారాలు చాలా ఉన్నాయి. Amendment stage లో అవన్నీ జాగ్రత్తగా మాట్లాడుకోవచ్చు. ముఖ్యమైన విషయం సహకార సంఘాలలో Government interference, State interference ఉండకూడదు అనే సూత్రాన్ని అమలుపరచాలి. ఆ సూత్రం పెట్టుకొని ప్రతి Section చూడాలి. Legislature లో కొంతమంది కాంగ్రెసు పార్టీ, కొంతమంది Opposition Party అని అనుకుంటున్నాము. నేను ఆ ఉద్దేశ్యంతో మాట్లాడడం లేదని మనవి చేస్తున్నాను సహకారోద్యమం అంటే మా అందరికీ యిష్టమే. సహకారోద్యమం ప్రబలంగా పెరగాలి అన్నట్లయితే గవర్నమెంటు interference తగ్గాలి. ఇది నేను అన్నమాట కాదు. పండిట్ నెహ్రూగారు చెప్పినమాట. 5 సంవత్సరాల క్రిందట చెప్పినమాట ఈ వేళ అన్నట్లయితే మనకు తెలియలేదనుకోవచ్చు 5 ఏండ్ల క్రింద చెప్పినమాట. ఆయన speech అంతా ప్రభుత్వ records లో వచ్చే ఉంటుంది. Third All India Cooperative Conference లో ఆయన చాల strongest terms లో condemn చేశారు. Rural Credit Survey ఆ report accept చేయడం, కొంతవరకు తాను responsible గా నేతప్పు చేశాను అని అందులో చెప్పారు. State interference విషయమై, State participation విషయమైకూడ ఆయన చాల వ్యతిరేకంగా చెప్పారు. మనకు ఏదైనా mind democratic గా ఉన్నట్లయితే, మన దృష్టి democratic గా వెళ్ళినట్లయితే, People యొక్క Strength అంతా, people యొక్క Self confidence హెచ్చు చేయడం కోసమని సాధనం మోస్తరుగా ఉండేటటువంటి శాసనాలు చేయాలి. కాని ఏ శాసనాల వల్ల మనుష్యులయొక్క ఆత్మవిశ్వాసం తగ్గుతుందో అటువంటి శాసనములు చేసినట్లయితే సహకారోద్యమం పెంచడం చాల కష్టం అవుతుంది. అందుచేత బాగా broad minded గా ఆలోచించి అందులో మేము amendments పెట్టినప్పుడు, వాటి విషయమై జవాబులు చెప్పినప్పుడు గాని ఏమైనా మార్పుదానికి యత్నం చేయాలని మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను. పండిట్ నెహ్రూగారే State interference, State participation తగ్గించివేయాలని చెప్పారు. మన యొక్క ఉద్దేశ్యము కూడ అదే. 30 ఏండ్ల క్రింద అంతే 50 ఏండ్ల క్రింద అంతే. Powers అన్నీ యిచ్చినట్లయితే యిదేమీ మంచిది కాదని నేను మనవి చేస్తున్నాను. బార్ కౌన్సిల్ మెంబర్స్ బార్ కౌన్సిల్ పనిచేయడానికి అధికారమున్నట్లుగా, వారి

సహకారోద్యమములోవి ప్రధానమైన విషయాలను వారు చెప్పారు. అందులో మొదటిది మెంబర్‌షిప్ విషయం. ఎవరు అడిగితే వారికి మెంబర్‌షిప్ యివ్వడం లేదు అని ఎంతోమంది సభ్యులు చెబుతూ దానిపై అనేక సూచనలు కూడా చేశారు, ఆ విషయంలో ప్రభుత్వం పెద్ద మార్పు తీసుకువచ్చింది. బ్రహ్మానందరెడ్డిగారు దీనిని 'సర్వరోగ నివారణి' అనిఅంటే కమ్యూనిష్టు సోదరుడు 'ఇది సర్వరోగ నివారిణి' అని అంటే ఎలాఅవుతుంది; ఎప్పుడు జబ్బులు పోయాయి, అని అంటున్నారు. సర్వరోగ నివారిణి అనే ఒకమందును తీసుకువచ్చాము. జబ్బులన్నీ బాగు అవుతాయని అనుకుంటున్నాము. ఇంకా ఆ మందు వాడందే జబ్బులు పోలేదే అంటే ఎలా? ఇలా ఆలోచిస్తే మనం ఏ రకంగా ముందుకు వెళ్ళగలమని నా ప్రశ్న. మనం అనేక శాసనాలు చేసుకుంటున్నాం. ఆచరణలో వాటిలో ఏవైనా లోటుపాట్లు కనబడితే ప్రభుత్వం వాటిని వెంటనే సరిదిద్దడానికి ప్రయత్నిస్తూనేవున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: 'సర్వరోగ నివారిణి' మందు వాడినట్లయితే, రోగంకంటే మందుయొక్క ప్రమాదం ఎక్కువగా వుంటుందేమోనని నా అనుమానం.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు: అనుమానాలతో మందు తీసుకుంటే, ఆ మందు ఏ విధంగా ఫలిస్తుందో అందరికీ తెలుసు. మనం ఏ కార్యం ప్రారంభించినా విశ్వాసంతో ప్రారంభించాలి. ఏ శాసనం తీసుకొచ్చినా కొంచెం విశ్వాసం చూపించండి అని ప్రతిపక్షంలోని మిత్రులను కోరుతున్నాను. ఆచరణలో ఏవైనా లోటుపాట్లు వుంటే వాటిని సరిదిద్దు కొనడానికి ప్రభుత్వం ఎప్పుడూ సంసిద్ధంగానే వుంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, లక్ష్మణదాసు గారు కొంచెం సభ్యుడుగా మాట్లాడినట్లు మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు: అధ్యక్షా, నేను సభ్యుడిగానే మాట్లాడుతున్నాను. అందుచేత, వెంకటేశ్వర్లుగారేమీ బాధపడనక్కరలేదు.

ఎన్నో మార్పులతో యీ బిల్లును తీసుకువచ్చారు. ఈనాడు యీ కో-ఆపరేటివ్ ఉద్యమం దేశంలో ఎంతో పెంపొందవలసి వున్నది. ఈ ఉద్యమం ద్వారా దేశంలో ఆర్థిక విప్లవం తీసుకు రావలయుననే వుద్దేశంతో కాంగ్రెసు ప్రభుత్వాలు యిది తీసుకు వస్తున్నాయని అందరికీ తెలుసు.

ఈ సందర్భంలో నేను ఒక విషయం మాత్రం మనవిచేస్తాను బిల్లులో ఏ డిఫెక్టులున్నాయి; రిజిష్ట్రారుకు ఎక్కువ powers యిచ్చేశారు అనేదికాదు యిప్పుడు

రును వేసుకుంటే మంచిదని అన్నిపక్షాలతో కూడిన సభ్యులు అనుకొంటున్నప్పుడు యీ సహకార ఉద్యమంలో గైడెన్సు యివ్వడానికి అధికారాలు కూడ వుండాలి. మొట్టమొదటే సూపర్‌సీడ్ చేస్తారని వారు అనుమానించ నవసరంలేదు. సహకారోద్యమంలో నాకు 15 ఏండ్ల అనుభవం వుంది. ఆ సంస్థలను నడుపుతున్న వ్యక్తులనుబట్టి వాటి లోటుపాట్లు, గొప్పతనం కూడ కనుపిస్తూవుంటాయి. మన రాష్ట్రంలో సహకారోద్యమం చాలవరకు ముందుకువచ్చిందని చెప్పడానికి అవకాశం వున్నది. ఒకటి ఎందుచేతనో డిపోజిట్స్ రావనే అనుమానం వున్నది. ఒంగోలు దగ్గర [illegible]లో సహకార బ్యాంకు నేను చూశాను. వారు ప్రభుత్వం దగ్గర గాని, రిజర్వుబ్యాంకు దగ్గరనుంచిగాని కానీ తీసుకోకుండా వారి డిపాజిట్స్‌తో రైతాంగానికి కావలసిన అప్పులు యిస్తున్నారు. అందువలన నడవడినిబట్టి కూడ వుంటుందనే నమ్మకం నాకున్నది. ఈ నాడు రైతుల పరిస్థితి మనకు తెలుసు పల్లెటూళ్లలో రైతాంగానికి మనం యిస్తున్న అప్పుఎంత? ఎన్ని ఎకరాలున్నాసరే 500 రూపాయలు క్యాష్ క్రెడిట్ యిస్తున్నాము. సర్కారు జిల్లాలలో 2 వేలు, మాజిల్లా వంటిచోట్ల వేయిరూపాయలు మాక్జిమం యిస్తున్నాము. వందల ఎకరాలున్నవారికి కో-ఆపరేటివ్ సంస్థలద్వారా వేయి రూపాయలిచ్చినడుపు అంటే ఏవిధంగా నడపగలుగుతారని మనం ప్రశ్నించుకోవలసి యున్నది. ఇక్కడ వ్యక్తులనుంచి డబ్బు రాదని కాదు తప్పకుండా వస్తుంది, కాని వారిలో మనం ఒక విశ్వాసం కలిగించాలి. షెడ్యూల్డ్, బ్యాంక్సు, ఇన్సూరెన్సు కంపెనీ వంటివి వున్నాయి. వీటి డిపాజిట్సు కో-ఆపరేటివ్ బ్యాంకులలో వేయాలని మనం ఎందుకు నిబంధన చేయకూడదు? అట్లా చేయవలసిన అవసరం వున్నది. అది ప్రజలడబ్బే సహకార సంఘాలద్వారా రైతులకు కావలసిన డబ్బు అందేటట్లు వారికి నమ్మకం కలిగించినప్పుడు వారు తమదగ్గర ఏమైనా డబ్బువుంటే కో-ఆపరేటివ్ బ్యాంకులలో డిపాజిట్ చేయడానికి సంసిద్ధంగా వుంటారని సెల్ఫ్ సఫిషియంటుగా వున్నప్పుడు, బ్యాంకులకు బాగా డబ్బు వచ్చినప్పుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చెప్పినట్లుగా ప్రభుత్వ ఇంటర్‌ఫియరెన్స్ లేకుండా విడిచిపెట్టడానికి అవకాశం వుంటుంది. పెద్ద ఇంటర్‌ఫియరెన్స్ వున్నది సూపర్ సీడ్ చేస్తున్నారు అని యీ పరిస్థితులలో అంటే ఎట్లా? ఈనాడు ఎన్ని బ్యాంకులను సూపర్ సీడ్ చేస్తున్నారు? ఊరకనే ఊహాగానాలలోపడి ప్రభుత్వం ఎటువంటి మంచి వుద్దేశంతో తెచ్చినా ప్రభుత్వం తన అధికారం నిలబెట్టుకోడానికి ప్రయత్నం చేస్తోందని విమర్శించడం న్యాయంకాదు. మనం ఎన్నో చట్టాలు తెచ్చాము. ఈ శాసనసభ ముఖ్యంగా విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది. మనకున్న అధికారాలను పంచాయతీబోర్డులకు, పంచాయతీసమితులకు, జిల్లా పరిషత్తులకు అప్పచెప్పడములో కాంగ్రెసుప్రభుత్వం తనకున్న అధికారంలేకుండా పోతోంది అనేభయం లేకుండా ఎంత వేగంగా వీలయితే అంత

జేయాలి. దీనియొక్క ప్రధానోద్దేశాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయవలసిన అవసరంకూడ వున్నది. మనం ప్లానులు వేసుకొని అభివృద్ధి సాధిస్తున్నాము, లేదని చెప్పడంలేదు కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టి దేశాన్నభివృద్ధి చేయాలని ప్లానులు వేస్తున్నాము. ఈ నాడు సహకారోద్యమం మీద ఆధారపడివున్న రైతు ఎంత ఆర్థిక దుస్థితిలో వున్నాడో చూస్తే తెలుస్తుంది. పెద్దపెద్ద వడ్డీలకు అప్పులు తెచ్చుకొంటు న్నాడు. పంటలో మూడవవంతు వడ్డీవ్యాపారస్థులకు ధారపోస్తుంటే రైతు ఏ విధంగా బాగుపడుతాడనేది గమనించాలి. రైతాంగానికి కావలసిన సర్వ అప్పులుకూడ — ఇదే ఫస్ట్ ఛార్జిగాపెట్టి — ఇక్కడ దొరికినప్పుడు యింకొక చోటకు వెళ్ళవలసిన అవసరం లేదు. షార్టుటరంలోను, లాంగ్‌టరంలోను, వ్యవసాయానికి కావలసిన పరికరాలు, ఇతర అప్పులు సహకార సంఘాలద్వారా యిచ్చే ఏర్పాటు చేసినట్లయితే రైతాంగానికి వున్న ఆర్థిక దుస్థితిని తొలగించి దేశమునభివృద్ధి పరచవచ్చుననే సంపూర్ణమైన విశ్వాసం నాకువున్నది. ఈ నాడు రైతు ఎందుకు పండించలేక పోతున్నాడు? మన దేశానికి కావలసిన ఆహారధాన్యాలు ఇతర దేశాలనుంచి తెచ్చుకోవలసిన దుస్థితి ఎందుకు వచ్చింది? రైతు పండించలేదని కాదు. పండించడానికి ప్రయత్నం చేస్తు న్నాడు, పండిస్తున్నాడు. కాని రైతుకు కావలసిన క్రెడిట్, యింకా ఇతర సౌకర్యాలు అందించుకో లేక పోతున్నాము. సహకార సంఘాలద్వారా ఇట్టి సౌకర్యాలు కలుగ జేయాలి. మార్కెటింగు ఫెసిలిటీస్ కల్పించలేక పోతున్నాము. మా జిల్లాలో జూట్ పండిస్తే కలకత్తా మర్చంట్స్ దానిని కంట్రోలు చేస్తున్నారు. 20 రూపాయలంటే వెళ్ళవలసిందే, దానిని వుంచుకోడానికి ఫెసిలిటీలేదు. గోడౌన్స్‌లేవు. అక్కడ సహకారోద్యమం వ్యాప్తి చేయడానికి డబ్బులేదు. కలకత్తాలో కూర్చుని స్విచ్ బోర్డు నొక్కేవారి దయాదాక్షిణ్యాలమీద వున్నరైతు ఎన్నాళ్లు బ్రతకగలడని ప్రశ్నిస్తు న్నాను.

ప్రతి రైతు ప్రతి కూలి ఈ సహకారోద్యమానికి సహకారం ఇచ్చి ఇందులో సభ్యునిగా చేరడమే కాకుండా తన సర్వస్వము బ్యాంకు తాకట్టుపెట్టడానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పగలను. వారికి కావలసినది facility — వారికి కావలసినది ఎప్పుడైనా తీసుకోవచ్చును అనే విశ్వాసం వారికి కల్పించాలి. ఈ బిల్లు ప్యాసయినతరువాత కొన్ని byelaws మార్చుకోవలసి ఉంటుందని అనుకుంటాను. ఒక సొసైటీలో 50 మంది సభ్యులంటే అందులో 30 మంది అప్పును తీర్చి మిగిలిన ఇరవై మంది తీర్చక పోతే దానిని overdues society అంటున్నారు. ఆ అప్పు తీర్చిన 30 మంది మందికైనా అప్పు ఎందుకు దొరకకూడదు? ఇటువంటి అవకాశాలు కల్పించాలి. మన సహకార ఉద్యమానికి ఈ యాక్టు చాలావరకు ఉపయోగపడుతుందని అందులో అనుమానాలకు తావు లేదని ఒకవేళ ఏమైనా defects కనిపిస్తే వాటిని ఎప్పటికప్పుడు

నూటికి మూరు గ్రామాలలో కోఆపరేటివ్ ఉద్యమం వ్యాపించియున్నది. తెలంగాణాలో కూడా ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు బాగానే వ్యాపించియున్నది. మొత్తంపై ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 80-83 గ్రామాలవరకు కోఆపరేటివ్ ఉద్యమం విస్తరించియున్నది. సభ్యత్వం మాత్రం 23 శాతం వరకే ఉన్నది. కేవలం ఇట్లా వ్యాపించడమే కాదు. పూర్వం ఎంత చూచినా credit societies మాత్రమే ఉద్యమంగా ఉండేవి. ఈనాడు అనేక రూపాలలో అనేక రకాలైన సొసైటీలు వస్తున్నాయి. పారిశ్రామికంగా సొసైటీలు వస్తున్నాయి. వృత్తులు చేసేవారు సొసైటీలను పెట్టుకున్నారు. ఇరిగేషన్ సొసైటీలు వస్తున్నాయి; field labour societies వస్తున్నాయి. ఎన్నోరకాలుగా ఈ ఉద్యమం వ్యాప్తి చెందుతున్నదనేది గుర్తించాలని కోరుతున్నాను వీటి నిర్మాణానికి అభివృద్ధికి తగిన అవకాశాలు కల్పిస్తూ ఈ బిల్లులో ఏమైనా సెక్షన్లు పొందుపరచారా అనేది ఆలోచించాలి. నేను చదివినంతవరకు ఆరకంగా ఏమీ కనిపించదు. 1932 చట్టాన్నే అక్కడా ఇక్కడా మార్పులుచేసి ఒకరి అధికారాలు పెంచి ఈ బిల్లును తీసుకువచ్చారేకాని బ్రహ్మాండంగా వ్యాపించిన ఉద్యమానికి తగినట్లుగా ఈ చట్టాన్ని రూపొందించలేదనే విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. Credit societies మాత్రమే కాదని ముందే తెలియచేశాను, లాండ్ మార్టిగేజ్ బాంకునుంచి అనేక రకాలైన పద్ధతులలో అభివృద్ధి జరుగుతోంది. ఈ non-credit societies, credit societies అన్నింటిక్రింద కలిపి మొత్తం capital దాదాపు 130 కోట్లవరకు ఉన్నది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎంతో పీటిక్రింద Capital కూడా అంతా ఉన్నది. దానిని గురించి జాగ్రత్తగా పరిశీలన చేయవలసిన అవసరం ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదో రకంగా రిజిష్ట్రార్‌గారి ద్వారానే పరిష్కారమయ్యే సమస్యకాదు, ఈరోజున కోఆపరేటివ్ ఉద్యమం అభివృద్ధి చెందింది. అంటే ఎక్కువమంది నిస్వార్థకంగా పనిచేశారు కాబట్టే అభివృద్ధి చెందింది. ఎప్పుడయితే స్వార్థపరులు ఈఉద్యమాన్ని తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకున్నారో అప్పటినుంచి తగ్గిపోయింది. గ్రామాలలో credit societies వ్యాపించినా దానిలో చేరిన సభ్యులు చాలా తక్కువ అనేది స్పష్టంగా కనిపిస్తోంది. ఈ defects అన్నింటికి ఏమి చేయాలనేది మనం ఆలోచించాలి. Organisationలో దానికి మనం ఏరూపం ఇవ్వాలో, ఏరకమైన మార్పులు చేయాలో చూడాలి. ఏరకంగా మానేజిమెంటు ఉండాలనేది కూడా ప్రధానమైన సమస్యగా మనముందు ఉన్నది. బ్రహ్మానంద రెడ్డిగారికి కూడా తెలిసిన విషయమే. వుయ్యూరులో కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ పెట్టారు. అది ఈనాడు ప్రవేటు సెక్టరుకు పోయింది. ఒక వ్యక్తి దానిని తన గుప్పిట్లో పెట్టుకోగలిగాడు. అదేవిధంగా కోఆపరేటివ్ ఉద్యమం కొద్దిమంది ప్రయోజనాలకే ఉపయోగపడుతోందికాని రైతాంగానికి, ప్రజాబాహుళ్యానికి ఉపయోగపడు

డంలేదు. ఒక ఎకరము, రెండు ఎకరాలు వుంది, ఏ నాగలో ఎద్దులో కొను క్కొందామనుకొన్నవారికి, చిన్న వ్యాపారము చేసుకొందామనుకొన్నప్పటికి అప్పు ఇచ్చే పద్ధతి దీనిలో కల్పించడములేదు. దానికి ప్రధాన కారణము డైరెక్టర్లు దగ్గరనుంచి ఎక్కువమంది చూస్తాములే. వారి గుప్పిట్లోనే వుండి పోతోంది. క్రింది స్థాయికి తీసుకొని రాలేకపోయామనేది స్పష్టపడుతోంది. దానిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఈ బిల్లులో తీవ్రమైన మార్పులు రావలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. ఏవిధముగా credit societies పెరుగుతూ వచ్చినవో మనవి చేశాను. దానికి తగినట్లుగా వాటియొక్క మేనేజిమెంటు సరిగా లేదని చెబుతున్నాను. ఈ సొసైటీలు సరాసరిని ఒక్కొక్క borrower కి రు. 233/-లు అప్పు ఇస్తున్నది. మామూలు credit society లను verify చేసి చూడండి. నా అనుభవముపైన చెబుతు న్నాను. ఏ గ్రామములో చూసుకొన్నప్పటికి రు. 1000/-లు రు. 2000 తీసుకొన్నవారి సంఖ్య చాల తక్కువ. మొత్తము సభ్యులతో పోల్చి చూస్తే వారికి వచ్చేది రు. 233/-లు అంటే కొద్దిమందికి ఎక్కువ మొత్తము పోతోంది అనే విషయము స్పష్టముగా బోధపడుతుంది. దీనిని ఆపవలసిన అవసరం వుంది. లక్షణదాసుగారు ఒక salient point ని తీసుకొనివచ్చి పెట్టారు. ఈ కోఆపరేటివ్ సొసైటీలనుంచి తీసుకొన్న డబ్బును వడ్డీ వ్యాపారానికి ఉపయోగిస్తున్నారని ఆటుపైపున కూర్చొన్న దమువల్ల గట్టిగా చెప్పలేకపోయారు. కాని ఏ గ్రామములో చూసుకొన్నప్పటికి ఇది స్పష్టముగా బోధపడుతుంది. ఇది విచారణ చేయవలసిన అవసరము వుంది. వడ్డీ వ్యాపా రము పెట్టుకొన్నవారు డైరెక్టర్లుగా లేకుండా చేసే మార్గమేదైన ఆలోచించి దీనిలో provide చేయవలసిన అవసరము వున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక large scale society వుంటుంది. దానిలో 10 వేలో 14 వేలో వుంటుంది. ఆ డైరెక్టర్లు ఒకొక రు. 1000/-లు తీసుకొని మిగిలినవారికి ఏమీ లేకుండా చేయడము జరుగు తుంది. తిరిగి మా జగ్గయ్యపేటలో వున్న బ్యాంకులవంటివాటికి రు. 12/-లకు లేక రు. 15/-లకు వడ్డీకి ఇవ్వడం జరుగుతుంది. ఈ రకముగా cooperative movement దుర్వినియోగము జరుగుతుంది. దీనిని ఆపవలసిన అవసరము వున్న దని హెచ్చరిక చేస్తున్నాను. ఎన్నికలు ఇలా జరగాలని నిశ్చితముగా బిల్లులో ఏమీ వ్రాయలేదు రూల్సులో వ్రాస్తారట. ఏరకముగా చేయబోతారో మంత్రిగారు సమాధానము చెప్పాలి. పంచాయతీ సమితులలోని standing committee లకు proportional representation పెట్టి ఎన్నికలను జరపాలని అంటే గవర్నమెంటు వ్యతిరేకించినది. అదృష్టవశాత్తు అనుభవము దృష్ట్యా మారాలనే చైతన్యము వుండడమువల్ల కొంత మారారు. Proportional representationను ప్రవేశపెట్టారు. చాల బాగా వుంది. గ్రామాలలో ఈ రోజున అనేక

కాంగ్రెసు వారంతా ఒకటిగా వుండడములేదు. ఎవ్వరూ ఒకటిగా వుండడములేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు proportional representation ప్రకారము ఎన్నికలు జరపడము న్యాయము. అప్పుడు అందరికీ సంబంధించిన వారు వుంటారు. లేకపోతే ఈ సహకార ఉద్యమము భూస్వాముల గుప్పిటిలోనుంచి బయటపడదు. ఈ ఉద్యమాన్ని భూస్వాములు బంధించివేసి పెట్టారు అనేది వారి దృష్టికి తెస్తున్నాను. మెంబరుషిప్ విషయము. దీనికి సంబంధించిన మొదటి క్లాజు చాలా బాగావుంది. అయితే దానిని అమలు జరిపేది ఎట్లా ? ఎవరినైనా rufuse చేస్తే హైదరాబాదుకు వచ్చి Registrarకి చెప్పుకొంటే ఆయన విచారణ చేస్తారట నేను అడుగుతున్నాను.

"No society shall without sufficient cause refuse admission" Drafting చూడండి. Membership ని refuse చేయడానికి ఉపయోగపడుతుంది కాని encourage చేయడానికి ఉపయోగపడదు Categorical గా it must be made obligatory on the part of the society to admit a member.Disqualification ను దీనిలో వ్రాశాము. If he is not otherwisedisqualified, why should he not be admitted ?

Admit చేయాలని categorical గా వ్రాయకుండా వక్రముగా వ్రాసి హైదరాబాదుకు అప్పీలుకు పోవాలంటే సాధ్యమా ? ఏ శ్రీకాకుళంలోనో వున్న ఆయన ఏ లక్ష్మణదాసుగారి వెంబడోపడి ఈ మెంబరు షిప్ కోసము హైదరాబాదు వచ్చి చూసు కోవడము సాధ్యమా ? అమలు జరిగేనా ? మెంబరు షిప్ పెరిగే మార్గము దీనిలో ఒక్క రవ్వంత అయినా వుందా అనేది ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు గ్రామగ్రామానికి పెరిగిన సొసైటీలలో మెంబర్‌షిప్ విపరీతంగా పెరగాలంటే ఈనాడు వున్న పద్ధతులలో తీవ్రమైన మార్పులు తీసుకురావాలి. కనుక ఆ విధంగా మార్చాలని కోరుతున్నాను. ప్రతి గ్రామానికి సొసైటీ పెట్టాలని వుంది. అలా పెట్టాలనే దృక్పథం రెండవ పంచవర్ష ప్రణాళికలో వున్నట్లు నాకు గుర్తు. ఈనాడు కొన్ని గ్రామాలు కలపివున్నాయి. కొన్ని పెద్దవివున్నాయి. కొన్ని చిన్నవి వున్నాయి. పెద్దగ్రామాలలో ఎక్కువమంది. సభ్యులు వుంటారు, చిన్నగ్రామంలో సొసైటీ ఏర్పాటు కావాలంటే ఏమి చేయాలి, విడిపోవాలంటే ఏమి చేయాలి ; రిజిష్ట్రారు అంగీకరిస్తే ఏదైనా చేయవచ్చు. రిజిష్ట్రారు అంగీకరిస్తే ఒక సొసైటీని వేసివేయవచ్చు. ఇష్టం వున్నా లేకపోయినా ఆయన తలచుకొంటే రెండు సొసైటీలను కలిపి ఒకటి చేయవచ్చు. ఈమధ్య కోపరేషన్ మినిష్టర్ల కాన్ఫరెన్సులు జరుగుతూ వచ్చాయి.

జరిగే ఫ్యాక్టరీలు అవి. ఫ్యాక్టరి పేరు చెబితే బాగుండదని ఊరుకొంటున్నాను కాని సరిహద్దులు దాటి లారీలలో షుగర్ పోతుంటే షుగరును పట్టి లారీ మీద కేసు పెట్టిన సంఘటనలు వున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ దృష్టికి రావా అని అడుగుతున్నాను. ఇదే విధంగా చేయటం కోపరేటివ్ సెక్టార్‌ను అభివృద్ధి చేయటమా? లక్ష్మణదాస్‌గారు ఇందాకటి నుండి చెప్పుకొన్న సోషలిస్ట్ ధ్యేయంగా పెట్టుకొన్న సెక్టారును అభివృద్ధి చేయటమా అని అడుగుతున్నాను. ముగ్గురు డైరెక్టర్స్‌ను తీసుకొంటామని చెప్పటం ఏమి న్యాయమని అడుగుతున్నాను. ఈ సందర్భంలో మద్రాసు గవర్నమెంటు, యు. పి. గవర్నమెంటు ఈ పద్ధతి అవలంబించటంలేదు. మద్రాసు గవర్నమెంటు చెప్పింది తమకు చదివి వినిపిస్తాను. However the Madras Act recently passed and a draft Bill prepared by U. P. has incorporated a provision whereby the State Government can nominate all or a majority of members of the Board of Directors. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో గవర్నమెంటు పెట్టుబడి వున్నప్పుడు ఆ పెట్టుబడికి హామీ ఏమిటి? ఇదంతా తీసుకు వెళ్ళి ఏ వ్యక్తులకో కట్టబెట్టే పద్ధతికి స్వస్తి చెప్పాలి. కోపరేటివ్ మూవ్‌మెంట్ అభివృద్ధి కావలసిందే. కోపరేటివ్ సెక్టార్ పెరగాల్సిందే. కాని ప్రైవేటు సెక్టారును డెవలప్ చేయటానికి ప్రైవేటు ఇండివిడ్యువల్‌ను Private individual at the expense of rate payers, at the expense of ordinary mass of people

ఇదంతా తీసుకుపోయి..................

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇప్పుడు మనకు వున్నది The State Government nominates the directorate of cooperative sugar factories. వెంకటేశ్వర్లుగారి అభిప్రాయం అఫిషియల్స్ వుండాలనా, నాన్ అఫిషియల్స్ వుండకూడదనా?

*Sri Pillalamarri Venkateswarlu* : The State Government nominates for a certain period only, మనం అనుకొనేది ఇది చేయాలని.

*Mr. Deputy Speaker* : You have quoted the Madras provision. He would like to know whether that pattern of Madras should be for all the directors or some of the non-officials.

*Sri Pillalamarri Venkateswarlu* : That also, Sir. పబ్లిక్ సెక్టార్ విషయం వచ్చినప్పుడు కూడా గవర్నమెంటు తరఫున నామినేట్ చేయబడిన

లేనిచో మనం ప్రైవేటు వ్యక్తుల చేతులలో కోటాను కోట్ల రూ॥ లు పెట్టుతున్నాం. అది నిరుపయోగమౌతుంది. ఉయ్యూరు మిల్లులాగా అన్ని వ్యక్తులలోకి పోయే ప్రమాదమున్నది. ఇక audit and enquiry విషయమున్నది. Audit విషయంలో Registrars Conference కాటగారికల్‌గా చెప్పడం జరిగింది. ఇప్పుడు మన బిల్లులో వ్రాసింది ఏమిటి? He is subordinate to the Registrar అని ఉన్నది

Section 50 : "There shall be a separate wing for the audit in the Cooperative Department headed by the Chief Auditor who will work under the general superintendence and control of the Registrar of Cooperative Societies." అంటే ఏమిటి? Cooperative Registrar ఆఫీసులోనే ఒక బెంచి వేసి, ఇంకో జాయింట్ రెజిస్ట్రార్‌ను కూర్చోబెట్టి పనిచేయిస్తారు. He is controlled by the Registrar, ఇది సరైన పద్ధతికాదు Auditingకు ప్రత్యేకంగా ఒక departmental head ను పెట్టాలి. దానికి ఆఫీసు ఎక్కడ ఉంటుందనేది ముఖ్యంకాదు. రెజిస్ట్రార్‌కు subordinate చేయడం సరైన పద్ధతికాదు. 1959లో మైసూరులో జరిగిన Cooperative Ministers Conference లో చేసిన సూచన- ఏమిటంటే–It is considered that the responsibility for audit should not vest in the same person who is entrusted with supervision and inspection. Appointment of separate audit staff is therefore necessary."

దానిలో మొదటి వాక్యానికి వారు ప్లీడరుగాని వేరే interpretation ఇస్తారేమో నని నా భయం. "It is considered that audit should not vest in the same person ..." ఆతనికి subordinateగా ఉండకూడదు. Make it a separate department not subordinate toRegistrar. ఈ విధంగా ఉంటేనేగాని audit సరిగా జరగదని నా అభిప్రాయం. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. రెజిస్ట్రార్ ఇన్ని అధికారాలున్నాయంటే మంత్రిగారు కొన్ని జాయింట్ రెజిస్ట్రార్‌కు, కొన్ని R.C.S. కు వేరే అట. మొత్తంమీద ఆమోద ముద్ర పొంది రెజిస్ట్రార్ పేరుమీద ఇవి అన్నీ జరుగుతవి. బిల్లు చూచినచో సూపర్‌సీడ్ చేయడం దగ్గరనుంచి మెంబర్స్‌ను చేర్చుకోవడం దగ్గరనుంచి, అమాల్గమేట్ చేయాలో, అవసరంలేదో వారు ఎలా కావాలంటే అలా చేయవచ్చు. పోనీ ఈ పరిస్థితులలో సూపర్‌సీడ్ చేయవచ్చునని ఉన్నదా? లేదు. కనీసం మెజారిటీ మెంబర్ల తీర్మానాలకు కట్టుబడి ఉండాలో కూడ లేదు. మెజారిటీ కూడ తప్పు చేస్తారంటే ఒక్క-

అధికారులకు non-official bodies కు వుండు అధికారాలలో ఒక link ను పెట్టవలసిన అవసరం వున్నది. దానికి ఒక counter check పెట్టినట్లయితే యిప్పుడు జరుగుతున్న లంచగొండితనాన్ని కొంతవరకైన ఆపగలుగుతాము. ఇందులో Congress, Communist అనే విచక్షణలేదు. కాబట్టి మంత్రిగారు ఈవిషయం శ్రద్ధగా ఆలోచించాలని కోరుతున్నాను. Supersede చేయు విషయంలో కొన్ని సంగతులు చెప్పడం జరిగింది. ఎక్కడో హైదరాబాదులో కూర్చున్న Registrar కు అన్ని సంగతులు ఎలా తెలుస్తవి ? ఎవరినో ఒక officer ను enquire చేయుటకు పంపిస్తే ఆయనను influence చేయుటకు ప్రయత్నిస్తారు. ఈనాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాటిని మెరుగు పరచుటకు తగినరీతిలో rules ను తయారు చేస్తే బాగుంటుంది. General Body చేసిన తీర్మానాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అందువల్ల Registrar యొక్క అధికారాలను decentralise చేయాలి. ఇప్పుడు వున్న జిల్లా పరిషత్తు అధికారాలను కొన్నింటిని పంచాయితీలకిచ్చి try చేయాలి. వారు వాటిని misuse చేస్తే ప్రభుత్వం వీటిని మరలా తగ్గించవచ్చును.

అధ్యక్షా, మరొకవిషయం చెప్పి ముగిస్తాను. అది Co-operative services నుగురించి. Co-operative services personnel ను appoint చేసేదిగవర్నమెంటు, Registrar అంటే గవర్నమెంటు అని అర్థం చేసుకోమంటారు. నాకేమీ అభ్యంతరంలేదు. ఇందాకనే చెప్పాను. Co-operative ఉద్యమము 130 కోట్ల రూపాయల పెట్టుబడిలో నడుస్తున్నది. ఈ ఉద్యమం ద్వారా అనేక రకాల సొసయిటీలు ముందుకు వస్తున్నాయి. అభివృద్ధిచెందుతున్నాయి. అందుచేత వానికి services అంటూ వుండనక్కరలేదా ? యింకా Co-operative movement ను extend చేయదలచుకున్నాము అందుచేత co-operative services వుండాలని చాలమంది కోరుతూవచ్చారు. అసలు వీరిని ఎవ్వరు appoint చేస్తారంటె local గా వుండే co-operatvie బేంకు అధికారులు, రిజిష్ట్రార్స్ మొదలగువారు యీ విధంగా వుండడంచేత వచ్చే దుష్ఫలితాలు మనకు తెలుసును. ఈ పద్ధతి యీ రకంగా continue కావలసిందేనా ? ఇప్పుడు మనకు Public Servics Commission వుంది. దానిద్వారానో లేకయింకొకరకమైనసంస్థద్వారానో యీ co-operative serivces personnel ను recruit చేస్తే యీ Direct recruitment వల్ల వుండే కుతంత్రాలకు, నష్టాలకు తావు లేకుండాపోతుంది. దానివల్ల వచ్చేనష్టంఏమిటో నాకు అర్థంకాలేదు. ప్రభుత్వం ఇటువంటి ధోరణిలో వున్నట్లులేదు. ఇప్పటికీ యీ ఉద్యమము బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది. యింకా అభివృద్ధి చెందేదశలో యీ

దానిని monopoly చేసుకొని దాని యొక్క లాభాన్ని పొందే పరిస్థితి యింత వరకు వుండేది. అయితే దానికి కారణం కూడా లేకపోలేదు. Credit cooperative societies లో Joint liability వుండడం వలన ఇందులో కొంత monopoly కు అవకాశం లేకపోలేదు. కాని యిప్పుడు ఎవరినిబడితే వారిని సభ్యులుగా చేర్చుకోమన్నారు. ప్రభుత్వం ఒక ఉద్యమాన్ని Act ద్వారా నిర్వహించ దలచినప్పుడు దానికి ప్రభుత్వం సహాయం చేస్తున్నప్పుడు ఆ సహాయం అందరికి లభ్యంకావాలి గాని కొందరికి మాత్రం యీ సహాయం లభ్యం కావడం చాలా అన్యాయం. ఈ విధంగా Joint Liability వుండడం వలన ఎవరుబడితే వారు సభ్యులుగా చేరినప్పుడు ఆ సొసయిటీకి ఉండవలసిన Borrowing Power ను సెక్రటరీ గాని ప్రసిడెంటుగాని ఆస్థిలేనివాడుఅయి బీదవారయితే misuse చేయడానికి misapproppariationకు గాని అవకాశం వున్నది. ఎందుచేతనంటే ఎవరినిబడితె వారిని majority opinion ప్రకారం secretary గాను president గాను ఎన్నుకోవచ్చు. ఈ Joint liability వుండడంవల్ల అందరి సభ్యుల మీద పడుతుంది. ఈ ఉద్దేశ్యంతోనే అందరిని చేర్చుకోవడంలో కొంత అభ్యంతరం పెట్టడం నిజమే. అయితే అదిసరికాదు. ఆ విధంగా చేర్చుకోకపోతె సరయినటువంటి వారికి సహకారం యొక్క లాభం జరగడానికి అవకాశం లేకుండా వున్నది, అందుచేతనే మన మంత్రి వర్యులు, సహకారశాఖమాత్యులు అట్టి అవకాశానికి తావులేకుండా societiesను పెట్టడంలో గాని సభ్యులను admit చేసుకొనే విషయంలోగాని చాలా liberal గా ఎవరినిబడితే వారిని ఎంతమందయినా సరే సభ్యులుగా చేరే అవకాశం (కొన్ని disqualifications ఉన్నాసరే) కలుగజేశారు. అయితే మన పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు అధికారాలన్ని రిజిష్ట్రార్ గారిచేతిలో కేంద్రీకృతమై ఉన్నదని అభ్యంతరం చెప్పారు. నిజమే. ఇంతకుముందు నేను చెప్పినట్లుగా ఎవరిని బడితే వారిని సభ్యులుగా చేరడానికి అవకాశాలు వున్న యీ పరిస్థితులలో Societies సక్రమంగా నడవడానికి పైన ఉన్న వారికి కొంత అధికారం వుంటేనే గాని పని జరగదు. అందుచేత ఆ అధికారాన్ని registrar గారికి యిచ్చారు. అంతవరకు సబబుగానే ఉన్నది. అయితే సరిఅయిన కారణం ఏదైనా వుంటేనే గాని సభ్యత్వంలో చేరడానికి తిరస్కరించడానికి వీలులేదనే 'clause' దానిలోనే వున్నది. సభ్యులుగా చేరడానికి registrar గారికి applications పెట్టుకోవాలి. వారు అందరిని చేర్చుకోవచ్చు. సామాన్యంగా యింతవరకు జరిగే దేమంటే secretary కు petition పెట్టుకొనేవారు. సాధారణంగా అప్పుడు కొంత registration వుండేది ఇప్పుడు ఎవరుబడితే వారు చేరడానికి అవకాశం వున్నది. ఇది cooperative movement ను చాలాముందుకు తీసుకొని పోయే అవకాశం వున్నదని నేను మనవి చేస్తున్నాను. యిప్పుడు యీ

చేసుకోవడానికిగాని లేక pumpsets పెట్టుకోవడానికిగాని కొంత అప్పు తీసుకొని నప్పటికీ కూడా అక్కడ పెద్ద పెద్ద వడ్డీలతో అప్పులు పెరిగిపోయి ఉంటే వచ్చిన లాభం ఆ వడ్డీలకే పోతుంది కాబట్టి తిరిగి పాత ఋణాల విషయంలో కూడా అప్పు ఇచ్చే టటువంటి నిబంధనలు దానిలో పెట్టవలసినదని నేను మంత్రిగారూ ఇచ్చినటువంటి amendment లో చూచాను. పాత ఋణాలకు కూడా ఇవ్వవచ్చుననే ఉన్నది. చాల సంతోషించవలసిన విషయము, దానికి నేను మంత్రిగారిని అభినందిస్తున్నాను.

ముఖ్యంగా అధికారాలు ఎక్కువ ఇస్తున్నారు రిజిస్ట్రారుగారికి అని చెప్పారు. ఎవరికో ఒకరికి అధికారాలు ఉంటేనే ఈ సొసైటీలు సక్రమంగా నడుస్తాయి. కాని ఉండకపోతే జరగదు. అయితే ఇక్కడ ఉన్న సెక్షన్ 59 లో ఏ సొసైటీ యొక్క లేకపోతే ఏ Finance Bank యొక్క Officer గాని. servant గాని ఏదైనా తప్పుచేస్తే, prima facie case అతనిమీద ఉన్నదని రిజిస్ట్రారుగారు అనుకుంటే ఆ officer ను suspend చేయడానికి, direct చేయడానికి రిజిస్ట్రారుగారికి అధికారం ఉన్నది. ఆ విధముగా direct చేయడంతోటే ఆ సొసైటీ ఆయనను suspend చేయాలి. ఇది కొంచం అధికంగా ఉన్నదేమోనని నాకు తోస్తున్నది. ముఖ్యంగా ఏ సొసైటీకైనా general body ఉంటుంది. ఆ officer ఏదైనా నష్టం కలిగే టటువంటి పని చేస్తున్నాడు అంటే వాళ్లు చూసుకుంటారు. ఇంకా లేకపోతే direct చేయడంకంటే suggest చేస్తే ఆ ఆఫీసరు ఏదో మాకు మా enquiry వల్ల ఈ విధముగా కొంత సొసైటీకి నష్టము కలుగజేసేటటువంటి పని చేసినాడు అని మాకు తోస్తున్నది కాబట్టి మీరు అతనిని suspend చేయవలసినదని suggest చేస్తే ఆ suggestion general body లో పెట్టుకొని నిజముగా ఆ విధముగా జరిగి ఉంటే ఆ విధముగా చేసుకోవడానికి బాగుంటుంది కాని, లేకపోతే general body వారికి ఉన్నా అధికారాన్ని పొంతం తీసివేస్తున్నట్లుగా ఉన్నది. కాని మంత్రిగారు ఆ విషయంలో కూడా కొంచం ఆలోచించవలసి ఉంటుందని నేను కోరుతున్నాను. ఇంకో సెక్షన్ ఉన్నది. అది సెక్షన్ 109. Supervisory staff ను రిజిస్ట్రారుగారు డైరెక్టుగా appoint చేయవచ్చునని ఉన్నది. Supervisory staff ను ఎందుకు appoint చేయాలో మాకు అర్థము కావడంలేదు. ఎందుచేతనంటే రిజిస్ట్రారుగారి క్రింద వారి staff ఉన్నది. ఉద్యోగస్తులు ఉన్నారు. వారు audit చేస్తారు. Inspection చేస్తారు. enquiry చేస్తారు. ఏదైనా ఉంటే వారు చూసుకో వచ్చును. కాని supervisory staff ను వారు appoint చేసి ఆ staff యొక్క ఖర్చు అంతా ఆ సొసైటీలనే భరించాలని చెప్పడములో నాకేమీ అర్థం

లేదే. కాబట్టి ఈ nominations పద్ధతి పెట్టుకుంటూ పోతే ఇవి Government factories అవుతవే కాని co-operative factories కావు. గవర్నమెంటు మేనేజ్‌మెంటు క్రిందనే ఉంచపడుతున్నట్లు తెలుస్తున్నది.

ఎంతవరకు అని అన్నట్లయితే అసలు గవర్నమెంటు participation అందులో ఉన్నంతవరకు అని చెప్పి — 80 లక్షలో, 90 లక్షలో వచ్చు ఇవ్వాలన్నారు. — అదంతా తీరేవరకు అన్నారు. ఎప్పుడు తీరుతుంది ఇది అంతేకాక కొన్ని sugar factories expand చేయవలసి వస్తున్నది. అప్పుడు మరల Government participation వస్తుంది. ఇది perpetual గా Government management కాని producers management పేరు మాత్రంగా ఉండును. అందువల్ల చాల చిక్కులు వస్తున్నాయి. కాబట్టి ఈ nominations పద్ధతి పోవాలని నేను కోరుతున్నాను.

సూపర్‌సిషన్ విషయంలో ఈ అధికారం గవర్నమెంటు చేతులలో, రిజిస్ట్రారు చేతులలో గాని పెట్టడం చాల ఇబ్బందికి దారి తీస్తున్నది. ఎవరైతే వారికి వ్యతిరేకంగా ఉన్నారో వారు banksకు presidentsగా ఉండడానికి వీలులేదు. Societiesకు presidentsగా ఉండడానికి వీలులేదు అనేటటువంటి విధానాన్ని అనుసరించేదానికి వీలుగా ఉంటుంది, చిత్తూరు బ్యాంకు చరిత్ర మనకు బాగా అర్థము అయ్యే ఉన్నది. చిత్తూరు బ్యాంకు విషయంలో High Court కనుక లేకుండానే ఉన్నట్లయితే సూపర్‌సీడ్ చేసినటువంటి bank కు మరల non-officials వచ్చే వీలుండేదికాదు. మరల ఇంకోసారి సూపర్‌సీడ్ చేయబోతే దానిని అడ్డుకోవడానికి వీలుండేది కాదు. మరల ఎన్నికలు stop చేయాలనే ప్రయత్నాన్ని అడ్డుకోడానికి వీలుండేదికాదు. కాబట్టి కోర్టు రక్షణక్రింద ఈ societies banks బ్రతుకుతున్నాయి. కాని లేకపోతే మంత్రుల దయాదాక్షిణ్యాలమీద, వాళ్ళకు ఇష్టము లేనటువంటి వాళ్ళను తీసివేసేదానికి కూడ ఇది ఉపయోగపడుతుంది. ఇప్పుడు అమెరికాలో ఉన్నట్లుగా చేస్తే బాగుంటుంది. సూపర్‌సిషన్ కావలసి వచ్చినప్పుడు High Court కు వెళ్ళి supersede చేసే పద్ధతి పెట్టినట్లయితే అప్పుడు తప్పనిసరిగా గవర్నమెంటు ఏమిచేసేదానికి వీలు ఉండదు. న్యాయము జరుగుతుంది. ఎవరినీ గవర్నమెంటుకు వ్యతిరేకంగా ఉన్నవాళ్ళను తీసివేయడానికి వీలుండదు. కాబట్టి అలాంటిదానిని అంగీకరించాలని నేను కోరుతున్నాను.

గ్రామాలలో ఎవరైతే అప్పులు తీసుకొంటారో వారి agricultural producc కాని, లేక movables అన్నీ కూడా first charge అని పెట్టు

అని చెప్పి అందరి ఆస్తుల మీద వసూలు చేయవచ్చునని ఈ unlimited liability అనేది చాలా dangerous గా ఉన్నది. ఇన్ని పెట్టిన తరువాత, limited liability అన్ని societies కు పెట్టి ఎవరైతే అప్పులు తీసుకొంటారో వారు వారికి బాధ్యులుగా ఉండేటట్లు చేయాలి. అలా చేసినప్పుడు, ప్రతి సొసైటీలో కూడా ప్రతి వారిని చేర్చుకోవాలని వీలు ఉంటుంది. అలాగు కాకుండా unlimited liabilities పెట్టి అందరిని చేర్చుకోవాలని పెట్టినప్పుడు అది కొంచెం contradictory గా ఉంటుంది. ఆ విషయం గురించి మంత్రిగారు ఆలోచించవలెనని కోరుచున్నాను. Limited liabilities అన్ని societies కు తీసుకువస్తే దానివలన వచ్చే inconvenience ఏమిటి? దానివల్ల వచ్చే legal difficulties గాని, complications గాని ఏమిటో మంత్రిగారు సెలవివ్వవలెనని కోరుచున్నాను. ఇప్పుడు మనం as a principle పంచాయతీ చట్టము చేశాము. ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ ఉండాలని, అలాగే ప్రతి revenue గ్రామానికి ఒక society ఉండాలనేది ఇందులో లేదు. అది పెద్ద lacuna గా ఉన్నది. ఎందువల్లనంటె, ఏ గ్రామానికి ఆ గ్రామానికి credit societies ఉన్నట్లయితే ఎక్కువ మందికి అప్పులు ఇచ్చేదానికి వీలుగా ఉంటుంది. ఇప్పుడు ఇస్తున్నది అంతా credit మార్కెట్లో ఇస్తున్నారు. అసలు తకావీ loans ప్రత్యేకంగా ఉన్నవి. అసలు ఇది చాలా ఇబ్బందిగా ఉన్నది. తక్కావి loans ఏమో ఒకప్రక్క గవర్నమెంటు ఇస్తున్నది. Co-operative societies అప్పులు యిస్తున్నాయి. ఇంకొకప్రక్క Agricultural Department loans ఇస్తున్నారు, ఈ రకంగా 7, 8, 10 రకాలైన అప్పులు ఇస్తున్నారు. ఇవన్నీ కూడా channelise చేసి, ఒకే channel ద్వారా co-operatives ద్వారా గనుక ఇచ్చినట్లయితే చాలా బాగుంటుంది. ఆ records అంతా కూడ maintain చేయడానికి కూడా చాలా వీలుగా ఉంటుంది. ఈ మధ్య ఒకటి చూచాను. తకావీ loans విషయంలో, ఎవరైతే అప్పులు తీసుకోలేదో వాళ్ళమీదకూడా demands చేసి, జప్తులు చేస్తున్నారు. ఏమిటంటే, ఇదివరకు ఎవరైతే అప్పులు కట్టేశారో, సగము, సగము, అవి లెక్కలలో లేకుండ ఉన్నవి. అందువల్ల తక్కావీ loans మిగతా అన్నీ కూడా co-operative societies ద్వారా channelise చేసినట్లయితే గ్రామాలలో సులభంగా ఈ పరపతి దొరకడానికి వీలుగా ఉంటుంది. ఇదికూడా ప్రభుత్వము ఆలోచించాలని కోరుతున్నాను.

ఇంకొక విషయము. ఇంతవరకు credits మాత్రమే ఈ societies చేస్తున్నాయి. Rural credit societies మొత్తము survey చేసినట్లయితే, credit

విషయంలో, ప్రతి ఒక నియోజక వర్గములో అనండి, లేక తాలూకాలో అనండి, atleast 30 per cent బినామీ loans ఉన్నట్లు కన్పడుతుంది. ఈ బినామీ loans ఎందువల్ల తీసుకొంటున్నారు. దీనికి వీలు ఏలాగు కలుగుతున్నది. దీనిని restrict చేయడం గాని, లేకుండా చేయడం గాని ఏలాగు అనేది ప్రభుత్వము పరిశీలన చేయాలి దీనికి అవసరమైతే, ఒక Special officer ను వేసి పరిశీలన చేయిస్తే బాగుంటుంది. మొన్న 7,8 సొసైటీల survey చేస్తే, అందులో 1,2 సొసైటీలలో ఈ విధంగా బినామీ loans ఉన్నట్లుగా కన్పడటం కూడా జరిగింది. ఈ విధంగా బినామీ loans ఇవ్వడానికి అవకాశము లేకుండా Rules లో నిర్ణయం చేస్తే తప్ప మంచిది కాదని నేను చెప్పుతున్నాను. Medium term loans రైతులకు హెచ్చుగా కావాలి. దాని కొరకు డబ్బు ఇవ్వడము, అది వెంటనే సంవత్సరంలో కట్టడం అనేది కూడా ఉన్నది. కాని, రైతులు ఒక సంవత్సరంలోనే అసలు ఇవ్వడానికి వీలులేని పరిస్థితులు ఉన్నాయి. Backward areas లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతములోను, శ్రీకాకుళం, విశాఖపట్టణం ప్రాంతంలోను, ఇటు సర్కారు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలలోను పరిస్థితి చూచుకొన్నప్పుడు, వారికి ప్రతి సంవత్సరం పంట వస్తుందని నమ్మకం లేదు. 2, 3 సంవత్సరాలుగా, 4,5 సంవత్సరాలుగా అనావృష్టి వల్ల గాని, అతివృష్టి వల్ల గాని పంటలు చేతికి రాకుండా పోయే పరిస్థితి ఉన్నది. కాబట్టి medium term loans తీర్చుకోడానికి కొంత వ్యవధి ఎక్కువగా ఇచ్చినట్లయితే, రైతులు వాటిని చెల్లించుకునేదానికి సులభంగా ఉంటుంది కాబట్టి, అలాంటి ప్రయత్నం కూడా చేయాలని కోరుతున్నాను. తరువాత ఈ సొసైటీలో పదిమంది ఉండవచ్చునని అన్నారు. దానిలో కూడా ఒక చిక్కు ఉన్నది. పది మంది ఉండవచ్చునని అన్నప్పుడు, వారు ఒకే కుటుంబానికి లేదా 2,3 కుటుంబాలకు సంబంధించి ఉండరాదని చెప్పకపోతే, 2,3 కుటుంబములు చేరి ఒక సొసైటీగా ఏర్పాటు చేసుకొని, దానిలో కొన్ని సంవత్సరాలైనా సరే, తమ ప్రయోజనాలన్నీ తీరేవరకు దానిని తమ గుప్పెట్లో పెట్టుకోడానికి వీలుంటుంది. కాబట్టి దానిని కూడా define చేయాలని కోరుతున్నాను.

ఇకపోతే, ఈ co operative movement విషయంలో అసలు ప్రత్యేకంగా ఈ non-official organisations ను ఎక్కువగా ప్రోత్సహించాలి. ప్రచార కార్యక్రమం కూడా పెట్టాలి. ఇప్పుడు co-operative weeks అని పట్టణాలలో మాత్రం జరుపుతున్నారు. పల్లెటూళ్ళలో జరపడం లేదు. పల్లెటూళ్ళలో ఈ movement యొక్క విలువ వ్యాప్తి కాకుండా ఉన్నది. కాబట్టి ఈ co-operative weeks పల్లెటూళ్ళలో కూడా జరిపేందుకు ప్రభుత్వము instructions

గాణాలో ఉన్న ఆక్టులో surety loan ఇచ్చే అవకాశంలేకుండె. అది మంత్రి గారితో రిప్రెజెంట్ చేస్తే కొత్తఆక్టు వస్తుందని, అప్పుడు ఆంధ్రలో ఉన్న అవకాశం తెలంగాణాలో దొరకవచ్చునని తెలిపారు. ఇప్పుడు ఈ ఆక్టు వచ్చినతరువాత ఆ ప్రొవిజన్ ఉన్నా లేకపోయినా, రూల్సుద్వారా crop loans ఇచ్చే అవకాశం కలుగజేస్తారని మనవి చేస్తున్నాను. మైసూరు స్టేటులో, బొంబే స్టేటులో, బ్యాంకులు ఈ విధంగా crop loans ఇస్తున్నవి. అహ్మద్‌నగర్ బ్యాంక్, ఇంకామహారాష్ట్రంలో బ్యాంక్స్ చూశాను. షుగర్‌కేన్‌పైన 1 వెయ్యినుంచి 1400 వరకు ప్రతి ఎకరానికి crop loan ఇస్తున్నారు. బీదర్ డిస్ట్రిక్టులో రు. 500, 600లు షుగర్‌కేన్‌పైన, ఇంకా క్రాప్సుపైన crop loans ఇస్తున్నారు. తరువాత credit, marketing societiesకు linkచేసి ఆ సొసైటీస్‌ద్వారా ఛానలైజ్ చేయాలని ఆ సర్వే రిపోర్టులో సిఫారసు చేశారు. Kind రూపముగా కూడ ఇచ్చే అవకాశం ఉంటుంది. ఆ system కూడ adopt చేస్తే రైతులకు ఎక్కువ లాభం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

ఇంతకు పూర్వం All India level లో large size societies కొన్ని organise చేయబడినవి. ఆ సొసైటీస్ యొక్క working చేసి national Development Council 1958 లో ఒక decision తీసుకున్నది. ఇక ముందు large size societies, organise చేయకూడదన్నారు. ఒక సొసైటీలో 8,10 గ్రామాల నుండి. అందరూ అప్పులు తీసుకోమట జరిగింది; ఒక గ్రామం వాడు అప్పు తీర్చనందున మొత్తం ఆ గ్రామాలకు అప్పుదొరికే అవకాశం లేకపోయింది. అటువంటప్పుడు large size societies ను dissolve చేసి, కోఆపరేటివ్ సంస్థలు village level పైన organise చేయాలనుకుంటున్నాము గనుక అటువంటి పరిస్థితుల లో వారు రిజల్యూషన్ పాస్ చేస్తే, ప్రతి గ్రామం వేరే సొసైటీ ఆర్గనైజ్ చేసుకొనుటకు అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. కొందరు ఇందులో రిజిస్ట్రారుకు ఎక్కువ అధికారాలు ఇచ్చారని దానివల్ల ఇబ్బందులు రావచ్చునని తెలిపారు. అయితే సూపర్‌సీడ్ చేసే అధికారం మెంబర్స్‌కు ఉండాలని పెద్దలు విశ్వనాథం గారు సెలవిచ్చారు. కాని మెజారిటీ మెంబర్లు సొసైటీని exploit చేసి లాభపడుతూ వేరే సభ్యులకు లాభం కలగకుండ against rules నడుస్తూ మేమే లాభపడతామనంటే అది సమంజసం కాదు. అటువంటి సమయాలలో రిజిస్ట్రారు intefere కావాలి. లేకపోతే కొంతమందికే లాభం కలుగుతుంది, అందువల్ల ఆ అధికారాలు, రిజిస్ట్రారుకు ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఆఫిషియల్ పవర్సు రిజిస్ట్రారు గారి, ఆయన nominee-Deputy Registrar గారి చేస్తూ ఉంటారు. అది ఉండకూడదని అపోజిషన్ నుంచి చెప్ప

కష్టముగా ఉన్నది. అందువల్ల అన్ని అప్పులు కోఆపరేటివ్ డిపార్టుమెంటు ద్వారా ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ప్రతి కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు వేరువేరు స్టాఫ్, వేరువేరు పేస్కేల్స్ ఉన్నవి. ఆ స్టాఫ్‌కు ఒక బ్యాంకులో ఒక స్కేలు, ఇంకో బ్యాంకులో ఇంకో స్కేలు ఇస్తున్నారు. ఈ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ అన్నింటిలో ఉన్న స్టాఫ్ సర్వీసును రెగ్యులరైజ్ చేసి, వారందరి పేస్కేల్స్ ఒకేవిధంగా ఉండేటట్లు చేయాలని, ఎకౌంటెంట్‌కు యీ గ్రేడు, క్లర్క్స్‌కు యీ గ్రేడు అని నిర్ణయంచేసి వారిని ఒక బ్యాంక్ నుండి ఇంకోబ్యాంక్‌కు ట్రాన్స్‌ఫర్ చేసేటట్లు-చేయాలని, వీటికి కో-ఆపరేటివ్ సర్వీసెస్ అని పేరు పెట్టాలని మనవిచేస్తున్నాను. కో-ఆపరేటివ్ సంస్థలకు, మార్కెటింగ్ సొసైటీలకు యీ రోజున ఉన్న ప్రాముఖ్యాన్నిబట్టి చూస్తే, ప్రభుత్వం యీ డిపార్ట్‌మెంట్‌కు ఇస్తున్న ప్రాముఖ్యాన్నిబట్టి చూస్తే, దీనికి ప్రభుత్వం ఎంత డబ్బు ఇచ్చి సహాయం చేసినా అది తక్కువే అవుతుంది. ఫుడ్‌ప్రొడక్షన్‌లో యీ కో-ఆపరేటివ్ సంస్థలు ముఖ్యమైన పాత్ర వహించవలసి వస్తున్నది. ఎగ్రికల్చర్ ప్రొడక్షన్ కొరకు రైతులకు ఇప్పటికంటె హెచ్చు సహాయం ఇచ్చి, వారికి ఎక్కువ క్రాప్ లోన్స్ ఇవ్వవలసిఉన్నది. ఇప్పుడు మంత్రిగారు తెచ్చిన యీ బిల్లువల్ల స్యూరిటీ లోన్సు కూడ తెలంగాణా ఏరియాలో ఇచ్చే అవకాశం ఉంటుంది. రూల్సులో, క్రాప్‌లోన్స్ ఇవ్వటానికి కనీసం కొన్ని సెలక్టెడ్ మార్కెటింగ్ సొసైటీలోనైనా క్రెడిట్‌ను మార్కెటింగ్‌నుండి లింక్ చేసి, ఆ సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేయాలని మనవి చేస్తున్నాను. కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్‌లో బోర్డును మొదటి మూడు సంవత్సరాలకు—నామినేట్ చేస్తున్నారు. బొంబాయిలో ఉన్న కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్ బాగానే వర్కు చేస్తున్నవి, మైసూరులోకూడ కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీస్ బోర్డును మొదట నామినేట్ చేయడం జరుగుతున్నది. ఇక్కడకూడ తరువాత ఎలక్షన్స్‌కు అవకాశం ఉన్నట్లు అనుకొంటున్నాను. మార్కెటింగ్ సొసైటీలు, ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్—ఇవన్నీకూడ—ఎక్కడైనా ఒకటి రెండు సొసైటీలలో అటువంటి అవకాశాలు కలిగినా, యీ గ్రూప్, పార్టీ అనే పేరు నామమాత్రంగా కనుపిస్తుంది. మాజిల్లాలో నాలుగైదు లార్జ్‌సైజ్ సొసైటీలు అపోజిషన్‌వారిచేతిలో ఉన్నవి వాటిని ప్రభుత్వం సూపర్‌సీడ్ చేయలేదు. కేవలం అవి అపోజిషన్‌వారిచేతిలో ఉన్నవని చెప్పి, సూపర్‌సిషన్ చేయడమన్నది జరగదు. అయితే అక్కడ ఏదైనా తప్పు జరిగినా, అది అపోజిషన్ వారిచేతిల్లో ఉందికాబట్టి, సూపర్‌సీడ్ చేయకూడదు అనే సిద్ధాంతం యీ ప్రభుత్వంగాని, ప్రపంచంలో ఏ ప్రభుత్వంగాని అంగీకరించదు. ఈ

వెంటనే చంపారు. ఈనాడు వివిధ రూపాలలో అనేకమైన సహకారసంఘాలు వస్తున్నాయి. మనం కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్‌ను విస్తరింపజేయాలనుకొంటున్నాము. మూడవ ప్రణాళికలో మనం వేసిన లెఖ్ఖలు చూసుకొంటే ఒక విషయం బోధపడుతుంది. మన ఆంధ్రప్రదేశ్ జనాభా 360 లక్షలు. కాని సహకారసంఘాలలో ఉన్న సభ్యుల సంఖ్య 36 లక్షలు. అంటే 100 కి పది వంతులకన్న మించి మనం సహకార రంగంలోకి పోలేదన్నది అర్థం అవుతుంది. ఈ సహకార సంఘాల ద్వారా అప్పుల విస్తరణ 105 కోట్ల రు లు జరిగింది. బ్యాంకులనుండిగాని, రిజర్వుబ్యాంక్‌నుండిగాని ఏవిధంగా అయినా సరే, మొత్తంమీద డిస్ట్రిబ్యూట్ అయిన మొత్తం 105 కోట్ల రు. లు అని తేలుతుంది. అయితే 100 జనాభాలో పదిమంది మాత్రమే కో-ఆపరేటివ్ సంస్థలో ఉండగా, ఆ పది మందిలో అప్పు పొందగలిగినది, 10 పర్సెంట్ అయినా ఉన్నారో లేదో నేను చెప్పలేను. దీనినిబట్టి చూస్తే—ప్రతివాడూ కో-ఆపరేటివ్ సంస్థలలో సభ్యుడుగా చేరాలనే మన ఆశ నెరవేరటానికి ఎన్ని ప్లానులు కావలసి వస్తుందో నాకు బోధపడటంలేదు. నాగపూర్‌లో జరిగిన కాంగ్రెస్—ఎ. ఐ. సి. సి. సమావేశంలో కొత్త విధానం తీసుకొన్నారు. వ్యవసాయజీవితమంతా సహకార విధానంతో నడవాలని, సీలింగ్‌చట్టంద్వారా వచ్చేసర్‌ప్లస్‌లాండ్‌లో సహకారసంఘాల ద్వారా వ్యవసాయం సాగించాలని తీర్మానించారు. ఆ తీర్మానం చేసి నాలుగు సంవత్సరాలైనది అనుకొంటాను. మన రాష్ట్రంలో దానికి ఏమి జరిగిందో నాకు తెలియదు. మద్రాసు రాష్ట్రంలో నూతనమైన యాక్టు తయారుచేస్తూ ప్రత్యేకంగా దానికోసం ఒక ఛాప్టర్ క్రియేట్ చేశారు. కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలు ఎట్లా ఉండాలనేది చెబుతూ ఒక ఛాప్టర్ క్రియేట్ చేశారు. మన బిల్లులో కూడ ఏదైన సొసైటీ పెట్టవచ్చునని ఉన్నది కదా అని అనవచ్చును. కాని ఆ భావాన్ని, స్పిరిట్‌ను ఇంతవరకూ ఏమీ అమలుజరపలేదు. ఇప్పుడున్న సంఘాలపై ఎవరికి అధికారాలు ఇవ్వవలెనన్నది మంత్రిగారికి అనుమానం వచ్చింది ఈ ప్రభుత్వానికి డెమాక్రసీమీద నమ్మకం ఉంటే, ఆ అధికారం ప్రజలకు ఇచ్చివేయండి. ఈ ప్రభుత్వానికి ఆ నమ్మకం లేకపోతే ఆ అధికారం ప్రభుత్వం దగ్గరే ఉంచుకోండి. మధ్యన రిజిస్ట్రార్ ఎవరు? ఈ రిజిస్ట్రార్ ప్రభుత్వానికి సంబంధం లేకుండా వ్యవహారం చేసినట్లు అగుపడుతుంది. ప్రభుత్వం తనకు ఇంటరెస్ట్ ఉన్నచోట "నీవు యీ మాదిరిగా చేయమని" డైరక్టర్‌కు చెప్పి చేయిస్తుంది. ఇట్లా ప్రభుత్వానికి ఇష్టం లేనప్పుడు—ఎన్ని సొసైటీలను సూపర్‌సీడ్ చేశారో మనందరికీ తెలుసు. ఎక్కువ సొసైటీలు ప్రైవేట్‌పార్టీ చేతిలోలేవు. ఉన్నటువంటివన్నీ వారివే (ప్రభుత్వ పక్షానికి చెందినవారివే) అటువంటప్పుడు ప్రభుత్వానికి ఎందుకింకా అనుమానం? ఏదైనా సొసైటీ ప్రైవేట్‌పార్టీ చేతిలో ఉంటే, అక్కడ బాగా పని జరుగుతుంటే ఆ సొసైటీని రద్దుచేయటానికి కావలసిన అధికారాలన్నీ రిజిస్ట్రార్

చెప్పవచ్చు. ఇందాక వెంకటేశ్వర్లుగారు ఖమ్మం బ్యాంక్ సంగతి చెప్పారు. ఉన్నవాటిని చాలవరకు విస్తరిస్తున్నాము. విస్తరించాలని కూడ నా కోరిక. Industrial policy కూడ Co-operative క్రింద నడుపుతున్నారు. అది జరగాలనే కోరిక, ఈ Co-operative Industries లో ఎవరు సభ్యులుగా ఉంటారు ? Sugarcane Societies, Textile Societies ఇవి చాల పెద్ద సొసైటీలు కాని ఇవి ఎవరిచేతిలో ఉన్నాయి ? Master Weavers చేతిలో textile societies. పెద్ద రైతాంగం చేతిలో Sugarcane Societies ఉన్నాయి. వీళ్ళకు మన గవర్నమెంటు డబ్బుయిచ్చి వాళ్ళయొక్క ధరమ పెంచుకోడానికి, రైతాంగానికి డబ్బు యివ్వకుండా ఏడిపించడానికి, కూలీలను యిబ్బంది పెట్టడానికి తోడ్పడుతున్నది. కూలీలకు మనం ఉపన్యాసం చెపుతాము. Co-operative Commonwealth లో మీరు ఉన్నారు ఇంకా ఎందుకు భయపడతారు అని కూలీలకు అన్యాయం జరిగితే వాళ్ళు Labour Commissioner దగ్గరకు వెడితే—co-operative లో కూడమీరు అడ్డంవస్తారే అంటారు. విచారిస్తారా అంటే—వీళ్ళ influenec వంతా ఉపయోగించి labour ను వెళ్ళగొట్టిన కథ—మీకు ఏటికొప్పాకలో జరిగినది. జ్ఞాపకం ఉంటుంది. ఇదంతాదేనికి జరుగుతున్నది? Co-operative Commonwealth లో మనం అందరి దగ్గరకి వెడుతున్నామా లేక vested interest creat చేస్తున్నారా ? నాకు ఒక భయం ఉన్నది. పంచాయితీ బిల్లుమీదకూడ చెప్పాను ఇదివరకు ఉన్నటువంటి feudalism ఈ రూపంలో మారింది. మరొక section create అయింది. అధికారాన్ని ఆక్రమించుకొని ఉన్నటువంటి కీలక positions అన్నీతీసుకొని. Co-operative Societies అనండి, లేకపోతే controlled articles అనండి. లేకపోతే Industrial Co-operative Societies అనండి. లేకపోతే farming societies అనండి. ఏది వచ్చినా సరే ముందువాళ్ళు తీసుకొనేది తరువాత రానీయకుండా చేసేది. ఇందాక మంత్రిగారు జవాబు చెప్పారు. వాళ్ళముందు పెట్టేశారు. మేము అందరినీ చేర్చుకోమన్నాము వాళ్ళు చేర్చుకోలేదు. అందువల్ల వాళ్ళకు register చేయలేదు. తరువాత register చేశాము. సొసైటీ యిచ్చాము అన్నారు. కూలీలకు కొందరికి అయినా యిచ్చారు. సంతోషం. బాగానే ఉన్నది. కాని సరిగా work చేస్తుందేమో చూశారా ? సొసైటీని పని చేయలేదని Registrar కు చెపితే ఆయన ఎంత నిస్సహాయస్థితిలో ఉన్నారు అంటే నేను clear గా చెపుతున్నాను. అనేక విషయాలలో మేము ఆయన దగ్గరకు పోయినాము. పైనుంచి influence వస్తే మమ్మల్ని ఏమి చేయమంటారు అంటారు. అంతకన్నా ఆశ్చర్యకరమైన విషయం చెపుతాను. రెంటపాల Co-operative Society election

ఆలోచించడానికి చేస్తున్న పని తప్పితే యింకొకటి అవుపడదం లేదు. బ్యాంకులకు డబ్బు వస్తున్నది. మనకు రెండుమూడు రకాల బ్యాంకులు ఉన్నాయి. Central Co-operative Banks దాదాపుగా కాంగ్రెసు పెత్తందారుల చేతులలో ఉన్నాయి. ఆ డబ్బు అంతా తిరిగి వస్తుందని ఎవరూ అనుకోవద్దు. అది పొరపాటు అవుతుందని నేను చెప్పుతున్నాను. జూన్ 30 వ తారీఖున ఇనస్పెక్టర్లందరు పైలుదేరుతారు. అప్పటికే తీర్మానాలు వ్రాసి ఉంటారు. మాకు మళ్ళీ అంత అప్పు యిప్పించండి అని అడుగుతూ ఉంటారు. ఆ అప్పు యిచ్చినట్లు మళ్ళీ అప్పు return చేసినట్లు adjustment చేసి co-operative movement జరుగుతున్నది. ఇంకే ఎప్పుడో కొంప కూలిపోయే ప్రమాదం వస్తుంది. దానిని ఏమైనా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని అడుగుతున్నాను. Votingకు వచ్చేటప్పటికి చేతులు ఎత్తాలి. ఒకరు చేతులుదింపాలి, ఎందుకు యిది? ఒకమాట చెప్పరాదా? అందరికి secret ballot పెడతాము అని చెప్పరాదా? దానిని principle క్రింద ఒప్పుకుంటున్నాము అంటున్నారు కాని ఇప్పుడున్నటువంటి circumstances లో minority వాళ్ళు బలంగా ఉన్నట్లయితే చేతులెత్తి ఓటు చేయండి. Majority వాళ్ళు బలంగా ఉన్నట్లయితే ఎట్లా అయినా ఫరవాలేదు అనే సిద్ధాంతం మీద నిర్ణయించినట్లయితే చాల ప్రమాదం వస్తుంది. Territorial function కు సంబంధించి weaving కు ఒక Deputy Registrar మరొకదానికి మరొక Deputy Registrar ఈడిప్యూటీ రిజిష్ట్రార్లను వెతుక్కునేటప్పటికి traffic jam లో చుట్టాలను వెతుక్కున్నట్లు ఉంటుంది. అంతకన్న యింకేమీ లేదు. అంతా అందరే ఎక్కడ ఉన్నారో తెలియదు. నా అనుభవంతో చెప్పుతున్నాను. Registrar Office కు పోయి నాకు సంబంధించిన కాగితం ఎక్కడ ఉన్నదో వెతకడానికి 1½ రోజు పట్టింది.

ఆ తరువాత గోపాలస్వామి అయ్యంగార్ అధ్యక్షతన కమిటీని నియమించారు. వారుచాలా సూచనలు చేశారు. కాని అవేమీ అమలుజరగడం లేదు. ఈ లోపల కేంద్ర ప్రభుత్వం, కో-ఆపరేటివ్స్‌కున్ను, పంచాయతీలకు వర్కింగ్ కోఆర్డినేషన్ ఎలా వుండాలో చెప్పారు. ఒక్క మహారాష్ట్రమాత్రమే దానిని అమలుజరిపింది యిప్పటికి. తక్కినవారు ఎవరూ యింతవరకూ అమలుజరపలేదు. అయితే నేను యీ సందర్భంలో ఒక విషయం అడుగుతాను. ఇవాళ రాజకీయవిధానంలో మనం ఆర్థిక విధానాన్ని చొప్పిస్తున్నాం. దానిని ప్రజలముందుకు తీసుకువెడుతున్నాం. నిజానికి యీ అప్పులు క్రిందివారికి వెడతాయా అనేది ప్రధానమైన ప్రశ్న. ఈలోపల ఆలిండియా పాలసీ వచ్చింది. తక్కావీ అప్పులుగాని, యితరమైన ఏ అప్పులుగాని కో-ఆపరేటివ్స్ ద్వారానే క్రిందకు పంపించవలయునన్నారు. అధ్యక్షా, నూటఅయిదు కోట్ల కంటే

శ్రీ బి.హెచ్. నాగభూషణరావు (వరంగల్) : అధ్యక్షా, దాదాపు 65 సంవత్సరాల కోఆపరేటివ్ ఉద్యమచరిత్ర తరువాత యీ రోజున సమగ్రంగా తయారు జేశామంటున్న యీ బిల్లును చూస్తే యింకా ప్రారంభదశలోనేవున్నామని అనిపిస్తుంది, ఇందులోని నియమాలు, నిర్వచనాలు చూసిన తరువాత ఇది ధనికులక్కు, మధ్య తరగతి వారికితప్ప పేదవారికి సహకారోద్యమంలో పాల్గొనే హక్కు లభించదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. కో- ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటుచేసుకొనవలయునంటే, సామాన్యుడికేమీ యిది అనుకూలంగా వున్నట్లు కనబడడంలేదు. ముఖ్యమైన విషయం ఇది వారికి అందుబాటులో ఉండాలి. ఇందులో ఎంతోమంది. స్టాఫ్‌ను పెంచుతున్నారు. సీనియర్ కో-ఆపరేటివ్ యిన్‌స్పెక్టర్లు, డెప్యూటీ రిజిష్ట్రార్లు, సి. యస్. ఆర్స్ ఉన్నారు. ఒకసొసైటీని గనుక ఏర్పాటు చేసుకొనవలయుననుకుంటే రిజిష్ట్రారు ఆఫీసు చుట్టూ నాలుగు అయిదు నెలలు తిరిగినా రిజిష్టరు చేసే పరిస్థితి కనబడడంలేదు. అందుకు ఉదాహరణలు ఎన్నో చెప్పవచ్చును. బస్తీలలోనే అటువంటి పరిస్థితివుంటే ఇంక పల్లెటూళ్ళలో ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. వరంగల్లునగరంలో పేదకార్మికులు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ పెట్టుకొనవలయునని అయిదునెలలనుండి డెప్యూటీ రిజిష్ట్రారు వద్దకు వెడుతున్నప్పటికి, ఇంతవరకు అది రిజిష్టరు కాలేదు. రెండు మూడు నెలలలోపల తప్పకుండా రిజిష్టరు చేయవలయునని టైము లిమిట్ పెట్టినట్లుగా ఏమీ యిందులో కనబడడంలేదు. అటువంటి సవరణ ఏదైనా యిందులో తీసుకురావలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను. ఇంక రిజిష్టరు అయిన తరువాత ప్రతి సంవత్సరం వారు ఎలక్షన్సు జరుపుకోవాలి. ఎలెక్షన్సు గూర్చి చాల మంది మిత్రులు చెప్పారు. అందులోసీక్రెట్ బాలెట్ పద్ధతి అవసరమని సీక్రెట్ బాలట్‌పద్ధతి అందరూ గుర్తించిన విషయమే. ప్రభుత్వం దీనిని ఒక ఆప్షన్‌గా ఎందుకు తీసుకుంటున్నదో అర్థము కావడం లేదు. ఈమధ్య జరిగిన ఒక సంఘటన ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే యీ పద్ధతి ఎలా అమలు జరుగుతుందో తెలుస్తుంది, వరంగల్లులో డెప్యూటీ రిజిష్ట్రారు సమక్షములో ఎలెక్షన్సు జరిగినవి. అక్కడ వున్న సభ్యులు మొత్తం 14 మంది, లెక్కపెట్టిచెప్పినది 21 మంది అని 14 మంది అక్కడ వుంటే లెక్కకు 21 మంది ఎలా వస్తున్నారో తెలియదు. మళ్ళీ ఒకసారి లెక్కపెట్టించవలసినదిగా డెప్యూటీ రిజిష్ట్రారుగారిని కోరితే "అది నాకు సంబంధంలేదు" అన్నారాయన. 14 మందికి 21 మంది అని అంటూవుండే తమ కళ్ళముందు ఆ విధంగా జరుగుతున్నప్పటికి వారు జోక్యం కలుగజేసుకోలేదు. దానిపై రిజిష్ట్రారుగారికి అప్పీలు చేసుకొనడం జరిగింది, ఇంతవరకు దానిపై విచారణ జరగలేదు. చేతులు ఎత్తే పద్ధతి కంటే సీక్రెట్ బాలెట్ అయితే వోట్ల లెక్కింపు సక్రమంగా జరగడానికి వీలుం

అజమాయిషీక్రింద తీసుకున్నారు 6 లక్షల రూపాయల ఆస్తితో. వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒక చిన్న సొసైటీ విషయం చెప్పారు. అట్లాగే, ఇదికూడ 20 వేల రూపాయలతో తిరిగియిచ్చారు. ఇది యీవేళ దాదాపు బాంకరప్సీలో వున్నది. ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీవున్నది. దానిని సూపర్‌సీడ్ చేయడానికి ఒక సంవత్సరం పట్టింది. అంతకుముందు 20 వేలు కాజేస్తే యీ కేసు నడిపిస్తున్నప్పుడు యింకొక 15 వేలు కాజేశారు. రెండు నెలలు అయినా దానిని వశపర్చుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం వున్నది. సూపర్‌సెషనుకు ఆర్డర్సు వేయగానే, తక్షణమే కోర్టుద్వారానో లేక వారికి వున్న అధికారిద్వారానో దానిని చేపట్టే అవకాశం ప్రభుత్వానికి వుండాలి. రిజిష్ట్రారుగారిద్వారా కాకపోతే గ్రీవెన్స్ వున్న మెంబరు కోర్టుకు వెళ్ళి ఇంజంక్షను ఆర్డరు తెచ్చి వశపర్చుకొనే అవకాశం వుండాలి. క్లాజు 73లో రిజిష్ట్రారుకు ఒకఅవకాశం కల్పించారు. ఎవరైనా ఋణపడివుంటే ఆస్తిని జప్తుచేసుకోవచ్చునని వుంది. ఈమధ్యన ఒక ఘటన జరిగింది. డెప్యూటీ రిజిష్ట్రారు ఆర్బిట్రేషనులోవున్నప్పుడు ఒక వ్యక్తిమీద అటాచ్‌మెంటుకు ఆర్డర్సు పాస్ చేశారు. అతనికి ఆస్తిలేదు. అతను తండ్రి యింట్లోవున్నాడు. అవిభాజ్యకుటుంబానికి చెందిన అన్నదమ్ముల ఆస్తి అది. ఇది నా ఆస్తికాదుఅని మునిసిపాలిటీద్వారాను, యింకా ఇతరవిధాలుగాను రుజువుచేసినా వదలకుండా ఇంటిమీద దౌర్జన్యం చేశారు. అంటే యిది దాదాపు క్రిమినల్ ట్రెస్‌పాస్ అన్నమాట. ఈ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ యిన్‌ఫ్లుయన్షియల్ పర్సన్స్ పగ సాధించుకోడానికి అవకాశంగా ఉపయోగపడుతున్నాయి. అటాచ్‌మెంటు ఆర్డర్సు యివ్వకపూర్వం అసలు పరిస్థితి తెలుసుకొనే అవకాశంకూడ మెంబర్సుకు యివ్వడంలేదు. ఒక నోటీసు జారీచేసి, ఆస్తి వివరాలు తెలుసుకోడం, పిలవడం లేకుండా ఎవరి భూమిమీదనో అటాచ్‌మెంటుకు వెళ్ళడం, అది మాది కాదంటే వెనుక్కుపోవడం జరుగుతున్నది. అటాచ్‌మెంటు చేసే అధికారాలు రిజిష్ట్రారుకు, డెప్యూటీ రిజిష్ట్రారుకు వుండడం అంత మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఒక చిన్న సొసైటీ ఉదంతం చెబుతాను జనగాం తాలూకాలో అయినాపూర్ క్రెడిట్ సొసైటీ వున్నది. ఆ క్రెడిట్ సొసాయిటీ విచారణ 3-4 సంవత్సరాలనుంచీ జరుగుతోంది. ఏకోర్టుకైనా పోతే 5-6 నెలల్లో నిజానిజాలు బయటపడే అవకాశముండేది. అట్టి అవకాశం లేకుండా డెప్యూటీ రిజిష్ట్రారు క్రిందనే వుంచడంవల్ల 4 సంవత్సరాలైనా కేసు విచారణ జరగకుండా, సొసైటీ పంక్షను చేయడం లేదంటే విచారం ప్రకటించాలి. ఈ లోపభూయిష్టమైన విచారణపద్ధతి మంచిదికాదు. ఇట్టి అధికారం రిజిష్ట్రారునుంచి తీసేయాలని మనవి చేస్తున్నాను. ఒక సొసైటీ ఆడిట్ రిపోర్టులు 3-4 సంవత్సరాలైనా కూడ ఆ సొసైటీకి అందజేయబడవు. తప్పులుంటే చెప్పబడవు. చెప్పినా, ఆ

30-40-50 రూపాయల లోను యివ్వకూడదని ఆర్డరులు జారీ చేశారు. దానివల్ల పేద ప్రజలు యిబ్బందిపడుతున్నారని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. మంత్రిగారు సహకారం అనేది సర్వరోగ నివారిణి అని చెప్పారు. అట్లాఅయితే మనం హర్షించవలసిందే, నేను చెప్పబోయే జబ్బులను మంత్రిగారు include చేశారో లేదో తెలియదు. ఆ రోగాలకు ఉపశమనం, నివారణోపాయం కనిపించడం లేదు. మనకందరకు తెలిసిన విషయమే. సొసైటీల్లో ఎవరైనా మెంబరుగా చేరుదామంటే చేర్చుకోవడంలేదు 6వ క్లాజులో ప్రతివారు చేరడానికి అవకాశం ఇచ్చారు. ఏ పదిమంది సభ్యులైనా చేరి రిజిష్టరు చేయించుకోవడానికికూడా అవకాశం ఉంది. ఫైనాన్సింగ్ బ్యాంకువద్ద సహాయం పొందాలనే ఉద్దేశంతోనే సొసైటీలను రిజిష్టర్ చేసుకోవడం జరుగుతుంది. ఒకేగ్రామంలో రెండు మూడు సహకార సంఘాలు ఉండడానికి అవకాశం ఇస్తున్నప్పటికి, ఏ పార్టీ అధికారంలో ఉంటుందో, ఎవరికి ప్రాపకం ఉంటుందో వారికి సంబంధించిన సహకారసంఘాలకే ఫైనాన్సింగ్ బ్యాంకులనుంచి డబ్బువస్తుంది. మిగతావి పేరుకుమాత్రమే సంఘాలుగా ఉంటాయి కాని వాటికి డబ్బువచ్చే అవకాశం లేదు. మా గుంటూరు జిల్లాలో సెంట్రల్ బ్యాంకు ఉన్నది. తెనాలి పట్టణానికి urban bank ఉన్నది. వారికి అప్పు ఇవ్వవలసిందని రిజిష్ట్రారుగారు రికమెండుచేసినా, సెంట్రల్ బ్యాంకులోని వారికి urban bank లోని వారికి difference వుండడం వల్ల, వారికి సంబంధించిన వారు వీరుకారని అనుకోవడం వల్ల, అప్పులు నిరాకరిస్తున్నారు. ఎన్ని బాంకులను రిజిష్టరు చేసినా పేరుకుమాత్రమే అవుతోంది కాని సహకారం రావడానికి అవకాశం లేదు. ఇంతకుముందే సెంట్రల్ బాంకులో అధికారం చేపట్టారు. ఎన్నికలు పక్రమంగా జరిపి తీసివేయడానికి అవకాశం ఇవ్వలేదు. ఈ బిల్లులో నాముందు మాట్లాడినవారు రెండువైపులనుంచి చెప్పారు. అధ్యక్షునికే అధికారం ఇస్తే bogus ఎలక్షన్లు జరుగుతాయని చాలామంది సభ్యులు చెప్పారు. అదే మోస్తరుగా cooptions ద్వారా అధికారంలో క్రొత్తగా ఎన్నికలు ఏర్పాటు చేస్తారని కాని ఆ బాంకుకు డబ్బు ఇస్తారని కాని నమ్మకంలేదు. వారికి డబ్బు ఇవ్వకపోతే ఈ సొసైటీలవల్ల లాభంలేకుండా పోతుందని మనవిచేస్తున్నాను. ఒక సొసైటీ విడిపోవడానికి కాని కొన్ని సొసైటీలు కలవడానికి కాని అధికారం సొసైటీల వారికి ఇచ్చామని క్లాజు 12లో చెప్పారు. అందులో మరొకక్లాజు పెట్టారు- A soicety may, with the previous approval of the Registrar and by a resolution decide అన్నారు Previous approval of the Registrar ఎప్పుడు వస్తుంది? అధికారంలో వున్నవారు ఇవ్వవచ్చునంటే approval వస్తుంది; లేకపోతే లేదు. Previous approval రిజిష్ట్రారునుంచి వచ్చినా 2/3 మెజార్టీ వుండాలి; కోరం 2/5 of the total members of the society

ఎవరిని ఆర్థిక దుస్థితినుంచి ఉద్ధరించాలని భావించి సృష్టించారో వారికిమాత్రం అందు బాటులోలేవని చెప్పడానికి నేను బాధపడుతున్నాను. నా స్వానుభవంలో నేను గమనిం చినంతవరకు క్రెడిట్ సొసైటీలు కాని, సెంట్రల్‌బాంకులు కాని, మార్కెటింగ్ సొసై టీలుకాని పేదవారికి, షెడ్యూలు కులాలవారికి ఏమాత్రం అందుబాటులో లేవని ఘంటా పథంగా చెప్పగలను. వారికి అన్ని విధాలా అవకాశాలు కలిగిస్తేనే సహకారం అని పించుకుంటుంది. లేకపోతే ధనవంతులకు సంబంధించిన సహకారం అవుతుంది కాని పేదవారిని ఉద్ధరించే సహకారం కాదని నేను భావిస్తున్నాను. మా జిల్లాలో పేదవారికి సంబంధించిన 202 ఆది ఆంధ్ర ఫీల్డు లేబరు సొసైటీలు పనిచేస్తున్నాయి. ఈ సంస్థలలో ఏవిధమైన ప్రాతినిధ్యం లేక ఆర్థిక వసతులు సరిగా లేక బాధాఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఈ ఎఫ్. ఎల్. సొసైటీలకు గవర్నమెంటు వారు మా ప్రాంతాలలో వుండే లంకభూములు మూడు సంవత్సరాలకు lease కట్టి ఇస్తున్నారు. దానికి కొంతడబ్బు డిపాజిట్ చేయవలసిన పరిస్థితులున్నాయి. ఈ డబ్బు కోసమై మారుమూలల్లో వుండే పెద్దవారికి తనఖాగా వుంచి లంకలలోవారికి వచ్చేది నష్టపడి ఆ డబ్బు ప్రభుత్వానికి చెల్లించి చివరకు లంకభూములలో వచ్చే ఫలితాలను పొందే అవకాశం లేక అప్పులు పాలైపోతున్నారని విచారపూర్వకంగా మనవి చేస్తున్నాను.

ఇటువంటి పేదసంస్థలకు banks లోను, credit society లలోను, marketing society లలోను ఏమాత్రము అవకాశము లేకుండా పోయింది. ఆ అవకాశాన్ని కల్గించకపోతే సహకార ఉద్యమము వర్ధిల్లడానికి అవకాశము వుండదని మనవిచేస్తున్నాను. సహకారము మూలముగా మన ప్రజలు అనేక విధాల అభివృద్ధికి రావలసిన పరిస్థితులున్నవి. F. L. C. Society లకు ఏ విధమైన షరతులుపెట్ట కుండా credit society లలోను. సెంట్రల్ banks లోను సభ్యత్వమువుండే విధముగా ఈబిల్లును ఏర్పాటు చేస్తే కొంతవరకు సదుపాయము కల్గుతుందని నా అభి ప్రాయము. సెంట్రల్ బ్యాంకుల్లోవున్న shareholders అంతా డబ్బున్న వారు. కులరీత్యా పెద్దవారు తప్ప షెడ్యూలు కులాలకు సంబంధించిన వారికి ఒక్కస్థానము లేదు. నా కంటెముందు చాలమంది మాట్లాడడము జరిగింది. వారంతా అధికారాలను నిలబెట్టుకొనే క్లాజులుగా మార్చాలని, అందులోని డబ్బును దుర్వినియోగము చేసి అప హరించడానికి అవకాశములేని క్లాజులుగా మార్చాలనే ధోరణిలో మాట్లాడారు తప్ప ఈ పేదవారికి అవకాశము కల్పించే క్లాజుకావాలని కోరినవారు లేకపోవడము చాల దురదృష్టకరము. 100 మంది shareholders వున్న credit society లో గాని. central bank లో గాని ఒకస్థానము షెడ్యూలు కులాలవారికి ప్రత్యేకించే ఏర్పాటు

టుంది. The registrar must not be given to impose any by-law on any society. ఈ బిల్లులో అలాంటి పవర్సు ఇచ్చినందువల్ల ఏ by-law ను అయినా సొసైటీల పైన నిర్బంధముగా రుద్దే అధికారము వుంది. ఆ సొసైటీలకు ఇష్టము లేనప్పుడు ఆ by-laws ను రుద్దుటకు అధికారము లేకుండా వుంటే బాగుంటుందని నా ఉద్దేశ్యము. కొత్తబిల్లులో ఎంత మంది అయినా సభ్యులు అవటానికి అవకాశము కల్పించారు. ఒక గ్రామములో రెండు సొసైటీలు వుండటానికి అవకాశము వుంది. ఇక అప్పులు మంజూరు విషయములో చాల ఆలస్యము జరుగుతున్నదని అందరు feel అవుతున్నారు. ఇకముందయినా ఏలాంటి ఆలస్యము లేకుండా మంజూరయ్యే ఏర్పాటుచేయాలని మనవి చేస్తున్నాను. Long term loans వచ్చేఏర్పాటు చేయాలని నా కోరిక. ఎలక్షన్సును officials వచ్చి conduct చేయకపోతే గ్రామములోని అధికారవర్గము ఏమైనా చేయటానికి అవకాశము వుంది. కాబట్టి officials వచ్చి conduct చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇక 7% interestను charge చేస్తున్నారు కొంతమంది money lenders 6% interest కి కూడ అప్పులు ఇస్తున్నారు. కాబట్టి 5% interest కి తగ్గిస్తే ప్రతి ఒక్కరు ఈ సొసైటీలలో అప్పులు తీసుకొంటారు. ఇక division or amalgamation of societies విషయము వుంది. Divide చేసుకొంటామనిగాని, amalgamate జేసుకొంటామనికాని సొసైటీలు కోరినచో జేయాలి కాని రిజిస్ట్రార్ స్వయముగా చేసే అధికారం లేకుండా చేయాలని కోరుతున్నాను. Division or amalgamation of powers అన్నీ సొసైటీలకు ఇస్తేబాగుంటుందన్న అభిప్రాయం ఒకటి వుంది. సొసైటీలు విడిపోవాలంటే అసాధారణ కేసెస్‌లో రిజిష్ట్రారుకు పవర్ ఇచ్చి మిగిలిన విషయాలలో సొసైటీలకే ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ చట్టంలో ఇన్ని మాసాలలో కాని, ఇన్ని రోజులలో కాని ఎంక్వయిరీ పూర్తి చేయాలని స్పష్టంగా వ్రాయలేదు. వారు ఎన్ని సంవత్సరాలలో అయినా చేయటానికి అవకాశం వుంది. అందువల్ల మూడు మాసాలలో కాని, ఆరు మాసాలలో కాని అని వ్రాస్తే బాగుంటుందని నా ఉద్దేశం. మన చట్టములు రాను రాను తమాషాగా తయారవుతున్నాయి. There is a Bar of jurisdiction of Courts అని అన్నారు. ప్రతి దానికి ఇదేమాదిరి చేస్తున్నారు.

I do not know why Government is afraid of judiciary. I feel there must be jurisdiction of courts extended to these matters. Probably, they are afraid that the clauses in the Bill may be interpreted in the other way, and,

కొన్ని చోట్ల కోర్టుకుకూడ వెళ్ళారు. అక్కడ రుజువు కాకుండా వదిలిపెట్టబడినవి వున్నాయి. నామినేట్ చేయటానికి ప్రభుత్వం కొన్ని అవకాశాలు కల్పించింది. నామినేట్ చేసేవాని గురించి కూడా కౌన్సిల్‌లో ఒకసారి మంత్రిగారు ఇలా చెప్పారు:

Where the Government have subscribed to the share capital of a society or have guaranteed the repayment of principal and payment of interest on debentures issued by a society or have guaranteed repayment of principal and payment of interest on loans and advances to a society.

ఈ రకంగా వున్నప్పుడు నామినేట్ చేస్తున్నామన్నారు. నేను కొన్ని విషయాలు తమ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తాను. అనకాపల్లిలో కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి ప్రభుత్వం షేర్-కేపిటల్ ఇవ్వటంకాని, గ్యారెంటీ ఇవ్వటంకాని, ఆర్థిక సహాయం చేయటంకాని ఏమీ లేదు. దానిలో మొదటి మూడు సంవత్సరాల పిరియడ్. అని నామినేట్ చేశారు. తరువాత జనరల్‌బాడి ఎన్నికలు జరగాలని ప్రభుత్వానికి వ్రాస్తే ఫలానా బైలాస్ ఎమెండ్ చేయండని చెప్పటం జరిగింది. జనరల్ బాడిలో బైలాస్ను యునానిమస్‌గా పాస్ చేసి ప్రభుత్వానికి పంపించిన తరువాత మేము నామినేట్ చేస్తాము కాని ఎన్నికలు జరగటానికి వీలులేదని ఆర్డర్ వేసింది, మాకు ఎన్నికలు కావాలి. మేము మీ నుండి డబ్బు పుచ్చుకోలేదు కాబట్టి మాకు ఎన్నికలు జరపండి అని చెప్పి చెప్పి చివరకు హైకోర్టులో రిట్ వేసే పరిస్థితి వరకు వచ్చింది. హైకోర్టులో రిట్ వుంది. లార్జ్ స్కేల్ సొసైటీలకు ప్రభుత్వం కొంత లోన్స్ ఇచ్చింది. మూడో వంతు మందిని నామినేట్ చేసింది. కొన్ని సొసయిటీలు ఆర్థికంగా బాగుపడిన తరువాత ప్రభుత్వానికి లోన్ తిరిగి ఇచ్చివేస్తూ తరువాత మాకు నామినేషన్స్ అక్కరలేదు. అంటే డబ్బు తీసుకోరు. నామినేషన్స్ పద్ధతిని మానకోరు. ప్రభుత్వం అప్పు ఇచ్చినప్పుడు గవర్నమెంటు తరఫున చూసేవారు వుండాలనుకోవటంలో అర్థంవుంది కాని అక్కడ పనులు సక్రమంగా జరుగుతున్నప్పుడుకూడా గవర్నమెంటు నామినేట్ చేస్తూ వుండడంవల్ల కోర్టుకు వెళ్ళే పరిస్థితులు కలుగుతున్నాయి. అలాంటి పరిస్థితులు కల్పించటం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో ఎన్నికలు జరగాలంటే పది షేర్స్ వున్నవారే డైరెక్టరుగా నిలబడాలన్నారు. అంతకంటె తక్కువ షేర్స్ వున్నవారు నిలబడటానికి హక్కులేదని మోడల్ బైలాస్‌లో పెట్టారు. ఇది కోపరేటివ్ విధానానికి విరుద్ధంగా వుంది. ఒక్క షేరు వున్నా ఆ షేర్ హోల్డర్‌కు ఓటింగ్ హక్కు వుంటుంది. అందువల్ల ఒక్క షేరు వున్నా ఓటింగ్ హక్కు వున్నప్పుడు ఒక్క షేరువున్నా డైరెక్టరుగా నిలబడే

ఒక సభ్యునికి అప్పుఇవ్వకపోతే, ఆసొసైటీ ద్వారా అతను పొందవలసిన సౌకర్యాలు పొందలేక పోతే రిజిస్ట్రారుకు appeal చేసుకోవచ్చును అంటున్నారు. ఈ విషయంలో రిజిస్ట్రారు చేయగలిగింపంటూ ఉంటుందని నేను అనుకోవడం లేదు. కారణం ఏమనగా ఒక సొసైటీలో ఒక సభ్యునికి అప్పు ఇవ్వకపోతే ఆయన రిజిస్ట్రారుకు appeal చేసుకుంటాడు. రిజిస్ట్రారు అప్పు ఇవ్వమని direct చేస్తాడు. కాని అప్పు లిచ్చేది ఎవరు? సొసైటీ వారే గదా! దానిని సెంట్రల్ బ్యాంకు కూడ అంగీకరించాలి. వారు సొసైటీ recommend చేసిందా లేదా అని అడుగుతారు. అప్పుడు అది యథాప్రకారమౌతుంది. గనుక సొసైటీ ఏ finance bank కు affiliate ఔతుందో ఆ affiliatped bankకు appeal చేసుకునే అధికారం ఇవ్వాలి. Affiliate కాకపోతే రిజిస్ట్రారుకు అధికారం ఇచ్చే పద్ధతి ఉండడం బాగా ఉంటుంది. ఈ amendment ను move చేసినపుడు ఈ విషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. Cooperative Sugar factqries లో Sugar Cane Act ఉన్నది. ఇదిగాక Sugar Cane supply regulations ఉన్నవి. వీటిలో ఏది వర్తిసుంది. Cooperative Act ప్రకారం cane supply చేయకపోతే పదిరూ॥ల penalty ఉన్నది. Regulations ప్రకారం 3½ రూ॥ లు, ఐదు రూ॥ లు ఉన్నది. ఏది apply చేయాలో, ఏది apply చేయకూడదో తెలియకుండ ఉన్నవి. అనకాపల్లి sugar factory నుండి మేము bye-laws apply చేయాలా, లేక regulations ను apply చేయాలా? దేనిని ఆధారం చేసుకుని మేము చర్య తీసుకోవాలని అడిగితే దానికి సమాధానం రాలేదు. ఇది వ్యవసాయానికి సంబంధించిన విషయం గాన వారు దీనిని దృష్టిలో పెట్టుకుని ఏది వర్తింప చేయాలో వివరించాలని కోరుతున్నాము. ఇక లిక్విదేషన్సు 1947 లో చేయబడినవి కూడాను. ఇంతవరకు పూర్తి కాలేదు. మునగపాక గ్రామములో 1945 లో లిక్విదేషన్ చేశారు. కాని అది ఇంతవరకు పూర్తి కాలేదు. ఈ లిక్విడేటర్ కు remuneration ఇస్తారు. ఇన్ని సంవత్సరాలవరకు పూర్తి కావిచో డబ్బు అంతా ఆయన remuneration క్రిందనే పోతుంది. ఇక పంచుటకేమీ మిగలదు. ఇక సహకార రంగమునకు, ఇతర రంగాలకు Coordination లేదు. దానికి ప్రభుత్వ స్థాయిలో సరైన పద్ధతిలో చర్యలను తీసుకోవాలి. ఉదాహరణకు ఒంగోలులో Milk Cooperative Society ఉన్నది. అక్కడ హాస్పిటల్ పాలకు tenders ను పిలిచారు. ఈ సొసైటీ శేరు 0-75 n. p ఇస్తామన్నా: రూపాయకు supply చేస్తానన్న ఒక individual కు confirm చేయడంజరిగింది. దానిని గురించి Director of Medical services కు appeal చేసినా ఇంతవరకు సమాధానం రాలేదు. వ్యవసాయ కూలీలు టెక్నికల్ గా చూచినచో వారు ఒక

అవబోతుంది. గాని దానికి కావలసిన చెరుకు లేదు. దానం చేయమని Nizam
Sugar factory ను అడుగుతున్నారు. వారు refuse చేస్తున్నారు. ఇప్పుడు
February లోగా తయారయితే యిప్పటికి 2 నెలలు time మాత్రంవుంది. ఈ
ఫ్యాక్టరీలో 60 వేల సంచుల sugar ఉత్పత్తి అయ్యే అవకాశం వుంది. ఒక సంచికి
10 రూపాయలు వేసుకున్నా కనీసం 6 లక్షల రూపాయల profit ఆ sugar
factoryకి వస్తుంది, కాని ఆ అవకాశం పోయింది. దానికిగల కారణాలు విచారించ
చేయాలి, ఇప్పుడు nominate చేసిన board of directors పూర్వంవున్నవారే.
Promoters అంతా అందులో ఉన్నవారే. గాని ఒకరిని తరువాత మినహాయిం
చారు. ఈ విషయంలో కొద్దిగా దూరదృష్టి లోపించింది అనుకుంటాను. ఎవరయితే
దానిని ప్రాణప్రదంగా చూసుకొని దీనిగురించి కష్టం చేశారో వీరిని దానినుంచి తీసివే
శారు. రెండవది share capital గా కనీసం 1000 రూపాయలు వుండాలని అన్నా
1000 రూపాయలకు తక్కువగా ఉన్నవారు కూడా ఉన్నారు. ప్రజలదగ్గరినుండి
share capital రాబట్టే డైరక్టరుకే తగినన్ని shares లేనందువల్ల share
holders కు వారిపై పూర్తిగా నమ్మకం పోయింది. మూడవ విషయ మేమంటె
sugar factory కు nominate జేయడానికి ఈ పద్ధతికాకుండా zones పద్ధతి
ఏర్పాటు చేశారు. అందుచేత ఎవరిని ఐతే వారిని nominate జేస్తున్నారు. ఎవ
రిని nominate చేశారన్నది పెద్దవిషయంకాదు. వారు సమర్థులైనవారు కారు, దీని
క్రింద శ్రద్ధతీసుకుంటారో లేదో అనే విషయం చెప్పారు. ఇప్పుడే ఒక గౌరవ
సభ్యులు చెప్పారు. ఎందుకు ఒక share ఉన్నవారుdirector కావాలి? 10 shares
కొనలేని మనిషి యింత పెద్ద బాధ్యత ఎట్లు నిర్వహిస్తారు ? ఈ co-operative
sugar factory లోని యితర share holders కు ఎట్లా నమ్మకం కలిగిస్తారు?
దాని పెట్టుబడిక్రింద ఒకకోటి 50 లక్షలకు తక్కువకాకుండ కావాలి. 15 లేక 20
లక్షల వాటా ధనం కావాలి, ఇంత ఎవరిస్తారు? అందుచేత యింతకంటె
ఉదాత్తమయిన మనుష్యులు లేరా? అయితే ఒక factory నిర్వహణ
సరిగా జరగాలంటే దానిలో పనిచేసే కార్యకర్తలకు నిర్వహణాధికార్లపై నమ్మ
కం కలగాలి. అటువంటి నమ్మకం ఎవరిపైఉందో వారినే Government
nominate చేయాలని నేను భావిస్తూ ఉన్నాను. అసలు nominate చేయడమే
మంచిదా కాదా అంటె అది వేరేసంగతి ఎక్కడెక్కడ nominate చేయదలచుకుంటె
అక్కడక్కడ సమర్థులైనవారిని nominate చేసేటట్లు వుంటే అక్కడ పనులు సక్ర
మంగా నడుస్తాయి. ఇంతవరకు ప్రభుత్వంలో పనిచేసేవారు తప్పు చేస్తే వారిని దండి
స్తాం. Disciplinary action తీసుకొంటాం. ఇప్పుడు Directors ను
nominate చేయడంవల్ల వారు తప్పుచేసి factory ను సరిగ్గా నడిపించకపోతే

కు వస్తుంది." బొంబాయి ప్రభుత్వం చెరకు వేసేటప్పుడు ఎకరానికి రు. 1200 లు అప్పుగా యిస్తున్నారు. మన ప్రభుత్వం 700 రు॥ లు యిస్తున్నారు. అంతేకాక బాగా return వచ్చే paddy fields పై ఎకరానికి 'యింత' అని long term loans ప్రభుత్వం యిస్తే అధికోత్పత్తికి దోహదం చేసినదవుతుంది. ఇప్పుడు చెరకు పంట తీసుకోండి, బొంబాయిలో ఒక ఎకరానికి 70 లేక 100 టన్నులు చెరకు పండుతున్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో 30 లేక 40 టన్నులు పండుతోంది. మనం బొంబాయికి ఏవిధంగాను తీసిపోమని మనం గుర్తించాలి. అయితే రైతుకు తగిన ప్రోత్సాహం లభించకపోతే ఉత్పత్తి తక్కువ అవుతుంది. ముఖ్యంగా గత సంవత్సరం Co-operative Bank ద్వారా ఎంత అప్పులు యిచ్చాం యీ సంవత్సరం ఎంత యిచ్చాం. మనం యిచ్చే అప్పులు యింకా ఎక్కువగాను విస్తృతంగాను యిస్తే మన రైతులు ప్రోత్సాహంగా పనిచేయగలుగుతారు, మనం పెట్టుకున్న లక్ష్యాలు మనం సాధించుకోగలుగుతాం అని చెప్పుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. రాజమల్లు : అధ్యక్షా, ఈ బిల్లుకు ఎంత ప్రాముఖ్యత ఉన్నా, ఎంత ముఖ్యమైనదయినా దీనిని implement చేయడంలో fail అయితే పరిణామాలు ఏ మాదిరిగా వుంటాయంటే, యితర విషయాలలో fail అయితే కలిగే పరిణామాలవంటివే దీనివలన కూడా వస్తవి. మొత్తం ప్రపంచంలో ఏ రాష్ట్రం చూసినా ఏ పార్టీ చూసినా బీదవారి పేరు చెప్పుకొని చలామణీ అవుతోంది, పెట్టుబడిదారులు (capitalists) ధనికులు, బీదవారిని exploit చేస్తున్నారు. వారికి న్యాయంగా దొరకవలసిన ఆదాయాన్ని దొరకనివ్వడంలేదు, అందుకని దేశంలోవున్న పెద్ద నాయకులు ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ అధినేతలు సోషలిజాన్ని దేశంలో తీసుకొనిరాకపోతే వేరే గత్యంతరం లేదని అంటున్నారు. గాని దానిలో కొన్ని fundamental defects, fundamental defects అంటే బాగుంటుందో లేకుంటె fundamental mischiefs అంటె బాగుంటుందో, అన్నప్పుడు

*Mr. Speaker* : Mischief is not a proper word.

*Sri K. Rajamallu* ; I withdraw that. ఈబిల్లును సదుద్దేశ్యంతోనే చేసినా ప్రస్తుతం అమలుపెట్టేవాటిని replace చేశారు. పాతకాలములోఉన్న పెద్దపెద్ద industrialists ను, భూస్వాములను replace చేస్తున్నారు. ఇది ఒక new class. ఒక క్రొత్తవర్గము అయిపోయింది. ఇందువల్ల క్రొత్త చిక్కులు వచ్చిపడినాయి. Co-operative movement సరిగా నడవాలంటే, ఆ లక్ష్యాలు మనకు సిద్ధించాలంటే మూడు ముఖ్యవిషయాలు గమనించాలి, ఈ సంస్థలను supervise చేసే అధికారులు, ఆ సొసైటీలు నడిపే అధికారులు, డైరెక్టర్స్, ఆ

డిన్నర్లకు డబ్బు ఎలావస్తుంది. ఎవరికొరకు డబ్బు ఖర్చుపెడుతున్నారు. పేరు చెప్పుకోవడం సొసయిటీ అని. Members జీతగాళ్లతప్ప వాళ్ళకు సరియైన హక్కులు గాని, వాటి ఆదాయంలో సమానముగా వాళ్ళకు ఇవ్వడంకాని లేదు. దీనికంతా ఎవరు కారకులు అంటే- ఇప్పుడు దానిలో officers కూడా supervision సరిగా చేసుకోవాలి. సరిగా పనిచేస్తున్నారో లేదో చూడాలి. Supervision కూడా సరిగా లేదు. ఎందుకులేదు అంటే వాళ్ళకుకూడా కొన్ని ఇబ్బందులున్నాయి. Officer నిజముగా పనిచేస్తే 3 వ రోజు transfer చేయిస్తారు అక్కడినుంచి. వాళ్ళతో కలిసిపోవాలి. He should become one of the members of the society అతనికికూడా కాస్తో కూస్తో మామూలు నడుస్తుంది. అందరికి నడుస్తుంది. ఈమాదిరి ఉంటుంది. దానిలో ఉండేదానివి మాత్రమే చెబుతున్నాను. మన officer లకు ఏమికావాలి. Formalities complete కావాలి. Society ఎవరికి ఇవ్వాలి అనేవి కావాలి. Vouchers మొదలైనవి కావాలి. నేను కండ్లారా చూచినాను. ఒక society డబ్బు అంతా తిని కూర్చున్నారు. Instalment basis పైన చేస్తున్నారు. నెలకు ఇంత అని instalment తీసుకొంటున్నారు. Officers కు ఏమి కావాలి ? Audit report కావాలి. Auditing అంతా ఒక farce. వాళ్ళకు ఏమి కావాలి ? వాళ్ళకు కాగితాలు కావాలి. కాగితాలమీద ఎక్కడెక్కడ ఎవరికి ఎంతెంత డబ్బు ఇస్తున్నారో ఎట్లా ఖర్చుపెడుతున్నారో ఏమిచేస్తున్నారో అది వాళ్ళు ready గానే ఉంటారు. మోసగాళ్ళకు ఉన్నన్ని ఉపాయాలు ఇంక ఎవరికీ ఉండవు. ఏమిటయ్యా ఇట్లా చేస్తూన్నారు అంటే, వాళ్ళకు కావలసినవి కాగితాలు మాకు కావలసినవి పైసలు అని అంటున్నారు. ఈమాదిరి ఉదాహరణలు ఇస్తూన్నాను. సిటీలోనే అని నేను చెబుతున్నాను. ఎన్నో సొసైటీలున్నాయి. ఎక్కడైనా soap manufacturing జరిగినదా ? ఆ డబ్బు ఆ మాదిరిగా వృధా అయిపోతున్నది. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రయత్నం చేసి ఆ factoryలు ఎక్కడ ఉన్నాయో చూడాలి. కొన్ని audit report లు చూస్తే ఏమితెలుస్తుందంటే 158 మందికి అప్పులు ఇచ్చినారు. వాళ్లు ఎక్కడ ఉన్నారో, వాళ్ళ whereabouts ఏమిటో వాళ్ళ పత్తాకూడా తెలియదు. Government enquiry చేసి వాళ్ళు ఎక్కడ ఉన్నారు, ఏమికత అని చూడడానికి ప్రయత్నం చేస్తూన్నారా ? ఈ మాదిరిగా ప్రభుత్వం డబ్బు ఖర్చుచేస్తున్నారు. లక్షలు చాల చక్కటి లక్షలు. కాని ఎవరిని గురించి మనము డబ్బు ఖర్చుపెడుతున్నాము. ఎందుకు డబ్బు ఖర్చుపెడుతున్నామో అది సరిగా ఖర్చు కానప్పుడుమనము ఎటువంటి శాసనము చేసినప్పటికి, ఏమిలేనప్పటికి లాభంలేదు. Loans to co-operative societies క్రింద, Visakapatam, West Godavari, Nellore, Anantapur, Warangal,

గ్రహిస్తున్నారు.వాళ్ళు గ్రహించి ఒక రెబెల్ మూడ్‌లోకి రాకుండా ఉండటానికి మినిష్టర్ గారు తలుచుకొనేటట్లు ఉంటే, ప్రభుత్వం తలచుకొనేదిఉంటే ఖచ్చితంగా డైనమిక్‌గా ఒక కార్యక్రమము ఇచ్చి ఈ పనిచేయాలని officer కు చెప్పాలి. Officers కూడా పని చేయకపోతే వాళ్ళను కూడా కఠినంగా శిక్షిస్తేనే ఈ co-operative movement సిద్ధాంతాలను అమలు జరపడానికి వీలుంటుంది కాని లేకపోతే లాభంలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (యర్రగొండిపాలెం) : అధ్యక్షా. ఈ చట్టానికి వెనుక అసలు ప్రాథమిక విషయాలు 3 ఉన్నాయి.

1. One for all and all for one. 2.Voluntary association
3. A State within State.

ఈ 3 ప్రాథమిక లక్ష్యాలు Co-operative movement లో ఉండాలి. నేను ఒక్కొక్కటిగా క్లాజులన్నీ చూసినప్పటికి, సారాంశము చూసినప్పటికి ఈ 3 ప్రాథమిక లక్ష్యాలను ఉల్లంఘించి ఉన్నదని చెప్పకతప్పదు.

ఈ సహకారోద్యమం యొక్క చరిత్ర 60, 65 సంవత్సరముల నుంచి ఉన్నా. ఇంతవరకు మన సమాజములో ఎంతమందిని ఈ సహకారోద్యమంలోకి ఉత్సాహపరచి తీసుకురాగలిగినారు అనే ప్రశ్న వేసుకొంటే 12 percent మాత్రమే అని చెప్పవలసియున్నది తక్కిన వారందరికి ఈసహకారోద్యమంలో ప్రోత్సాహము, ఉత్సాహము ఇవ్వలేక పోయినారని అందువల్ల వారు వచ్చి వీటిలో members గా రాలేక పోయినారని అర్థం అవుతుందికదా ! ఇప్పటికైనా అందరువచ్చి దద్దమ్మలుగా దీంట్లో చేరడానికి ఈ చట్టములోఏమున్నది, మొట్టమొదట ఒక association ను initiate చేస్తామనుకొంటే దానికి పదిమంది individuals ఉండాలి. అది అవసరమేమో నాకు తెలియడంలేదు ఒక్కరుచేసినా, తక్కినవన్నీ నెరవేరాలి. నేను ఈ చట్టము అంతా చూచాను అందులోని అంశాలన్నీ. మొత్తం సారాంశము అంతా చూచాను. అందులో ఏ ఒక్కటి నెరవేరక పోయినా, registration కాదు. దీని సారాంశము చూచినప్పుడు, ఇది ఈ మూడు ప్రాథమిక లక్షణాలను ఉల్లంఘించే ఉందని చెప్పక తప్పదు. మరి పదిమంది initiate చేయాలనే దాంట్లో ఏమి sanctity ఉందో నాకు అర్థం కావడంలేదు. రెండవది, మీరు ఈ సహకారోద్యమం ఇవ్వ

Service అది ఉండాలిగాని, సర్వాధికారం చేతిలో పెట్టుకొని నడిపేవిధంగా ఉండ కూడదు. ఈ societies సక్రమంగా సరియైన పద్ధతులలో నడిచేందుకు, వారికి assist చేయడము, తగిన సలహాలు ఇవ్వడము, నియమ నిబంధనావళిని చక్క-పెట్టడము, ఇవ్వన్ని చేయాలిగాని, సర్వాధికారాన్ని చేతిలోపెట్టుకొని చేయడం సరియైనది కాదని చెప్పకతప్పదు. తరువాత ఇంకొక ప్రధాన విషయం ఏమిటంటె, పంచాయితీలో ఏమో వర్గాన్ని ప్రభుత్వము చేతిలో పెట్టుకొన్నది. సమితి అధ్యక్షులను జిల్లా పరిషత్తు అధ్యక్షులను ఈ Co-operative societies Bills తోటి ఆ అధ్యక్షులందరినికూడ చేతిలోపెట్టుకొంటే, ఆ విధంగా ఈ మూడు వర్గాలవారు ప్రభుత్వానికి అండగా ఉండడానికి ఏమైనా ఇది ప్రయత్నమా అని చెప్పక తప్పదు. అంతేకాకుండ, ఈ సొసైటీస్‌లో కమిటీస్ విషయం గురించి clause 33 చూచినప్పుడు, one third గాని లేక ముగ్గురికి తక్కువ కాకుండ గాని ఆ committee లో ప్రభుత్వము nominate చేసేటటువంటి సదుపాయము ఉండాలని చెప్పినప్పుడు ఆ సొసైటీలన్నీ ఎవరిచేతిలోకి పోతాయో చెప్పండి. ఆ time లో ఎవరైతె Ruling party లో power లో ఉన్నారో, వాళ్ళకే తప్పకుండా అవన్నీ పోతాయి. ఆ officers అంతా ఆ party in power కే తప్పకుండా సహాయంచేస్తారు, వాళ్ళు one third భాగముగా వచ్చినప్పటికి, వాళ్ళుతప్పకుండా two third ఉంటారు. ఇది తప్పని సరిగా వాళ్ళ చేతిలోకి పోతుంది కాబట్టి ఇదిఒక రాజకీయ ఉద్దేశము అని చెప్పక తప్పదు. ఇంకొకటి, ఏదైనా ప్రతిపక్షం చేతిలోకి వచ్చినప్పుడు, ఇక ఈ bye-laws అవన్నీ ఉండనే ఉన్నాయి. Wilful గా bye-laws ను అతిక్రమించినాడనో, లేక amendments ఒప్పుకోలేదనో చెప్పడానికి సర్వధికారము Registrar గారిచేతిలోనే ఉన్నది ఇదిగోఆయన ఈ విధంగా disobey చేసినాడు, లేక bye-laws ను అతిక్రమించినాడు, ఈ ఉత్తరువును అతిక్రమించినాడు కాబట్టి దానిని supersede చేయండి అనేటటువంటి అధికారము కూడ వాళ్ళచేతిలో ఉన్నది, కాబట్టి ఇదిపరిపాలించేటటువంటి పార్టీకి చాలా దోహదకారిగ ఉన్నట్లుగా, ఇదంతా చూసుకొన్నప్పుడు తెలుస్తుంది.

తరువాత elections విషయం independent machinery కి ఇస్తామని మాటలలోమాత్రమే ఒప్పుకొన్నారు. అదివాస్తవంగా వచ్చేసరికి అదిమాత్రము లేదు.మనకుఉండనే ఉంది—"once a President is always a President అనేది మనకుఅనుభవమే ఒకసారి ప్రెసిడెంటుఆయినాడంటె, అతనిని తీసివేయాలంటే మాత్రం కష్టము. అసలు ఏ officer పోయినాగాని అతడు ఇంటిలో ఉండడు, పుస్తకాలు ఇవ్వమంటే ఇవ్వడు. ఈ supervisor 1,2 సార్లు తిరుగుతాడు, తరువాత